జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 16 ఫిబ్రవరి 2025 | సంపుటి : 17 | సంచిక : 292 | పేజీలు : 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

శ్రీ క్రోధి నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:42 AM , సూర్యాస్తమయం : 06:09 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## రూ.99వేలకే లైఫ్‌టైమ్ పానీ పూరీ

- ఏడాదిలో పానీపూరీలపై పెట్టే ఖర్చు కంటే తక్కువేనట!
- మహారాష్ట్రలో ఆరెంజ్ సిటీగా పేరుపొందిన నాగ్‌పూర్‌కు చెందిన చిరువ్యాపారి.
- ద్రవ్యోల్బణం, ఏటా పానిపూరీల మీద పెట్టే ఖర్చుతో పోలిస్తే ఈ ఆఫర్ చాలా తక్కువ

2

## ముంచుకొస్తున్న జనాభా సంక్షోభం

- యూరప్ 2100 నాటికి ప్రపంచంలోనే అత్యధిక వృద్ధాప్య జనాభా ఉన్న ప్రాంతాల్లో ఒకటిగా ఉంటుందని అంచనా.
- ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో నిరుద్యోగం పెచ్చురిల్లుతోంది.

2

# మరోసారి సమగ్ర కులగణన సర్వే

టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే అధికారులే ఇంటికి వస్తారు

కులగణన వివరాల నమోదు కోసం టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు

స్వచ్ఛందంగా ముందుకొచ్చి వివరాలు ఇవ్వాలని విజ్ఞప్తి

టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేస్తే అధికారులే మీ ఇంటికి వస్తారని వెల్లడి



ప్రజా జ్యోతి, హైదరాబాద్

సమగ్ర కులగణనలో పాల్గొనని వారి వివరాలను అధికారులు రేపటి నుంచి నమోదు చేయనున్నారు. స్వచ్ఛందంగా ముందుకొచ్చిన వారి వివరాలను నమోదు చేసుకోనున్నారు. కులగణన కోసం 040-21111111 టోల్ ఫ్రీ నంబరు అందుబాటులో ఉంటుందని ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే ఎన్యూమరేటర్లు ఇంటికి వచ్చి మరీ సంబంధిత వివరాలను నమోదు చేస్తారని వెల్లడించారు. అందుబాటులోనే ఎన్యూమరేటర్లు : గ్రామీణ ప్రాంతాలకు ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణాలు, - మిగతా2లో



## ప్రభుత్వ పథకాలను లఘు చిత్రాల ద్వారా ప్రచారం

- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై కీలక ప్రకటన
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో నిర్మాణం ప్రారంభం
- సమీక్షలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం

ప్రజా జ్యోతి, హైదరాబాద్

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ లేని జిల్లాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. మహబూబ్‌నగర్ జిల్లా నుంచి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం ప్రారంభించాలని తెలిపారు. ప్రభుత్వ పథకాలను లఘు చిత్రాల ద్వారా ప్రచారం - మిగతా2లో

# రాష్ట్రంలో రెండు బహిరంగ సభలు

## ప్రధాని మోదీని వ్యక్తిగతంగా తిట్టలేదు

## కులగణన, ఎస్సీ వర్గీకరణలో రాజకీయ జోక్యం లేదు

- కులగణన అమలుకు కమిటీ లేదా కమిషన్
- రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- ప్రధానిపై చేసిన వ్యాఖ్యలకు వివరణ ఇచ్చిన సీఎం
- మంత్రివర్గ విస్తరణపై రాహుల్ గాంధీతో చర్చించలేదు
- బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తాం
- ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటాం



ప్రజా జ్యోతి, హైదరాబాద్

ప్రధాని మోదీని తాను వ్యక్తిగతంగా తిట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రధానిని కించపరిచేలా మాట్లాడలేదన్నారు. వ్యక్తిగతంగా, పదవి పరంగా కించపరచలేదని వివరణ ఇచ్చారు. కేవలం మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే అన్నానని, మోదీ పుట్టకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని అన్నానని వివరించారు. తాను చేసిన వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారని తెలిపారు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలని సవాల్ విసిరారు. దిల్లీలోని టెన్ జన్‌పథ్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో భేటీ అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, మంత్రివర్గ విస్తరణపై రాహుల్ గాంధీతో చర్చించలేదని - మిగతా2లో

## ఆ విద్యుత్ శాఖ ఏడీఈ ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైనే

- రూ.50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఏడీఈ సతీశ్ రెడ్డి
- హైదరాబాద్, రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో స్థిరాస్తులు గుర్తించిన ఏసీబీ
- 22 ఎకరాల వ్యవసాయ భూమి, ఖాళీ స్థలాలు, విల్లా, భవనాలు గుర్తించిన అధికారులు

2



## మహిళలు మద్యం ఎక్కువగా సేవించే రాష్ట్రాల్లో అసోం

- కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ సర్వేలో ఆసక్తికర విషయాలు
- మహిళలు మద్యం అత్యధికంగా సేవించే రాష్ట్రాల్లో మొదటి స్థానంలో అసోం
- రెండో స్థానంలో మేఘాలయ, మూడో స్థానంలో అరుణాచల్ ప్రదేశ్

2





# రేవంత్.. రాహుల్ గాంధీ కులమేంటి?

- రాజాసింగ్.. వ్యక్తి కోసం పార్టీ రూల్స్ మారవు
- మన దేశ ప్రధానమంత్రిని ఎవరైనా గౌరవించాలి
- రేవంత్ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు
- మోదీ కులాన్ని బీసీ జాబితాలోకి చేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే
- కేంద్రమంత్రి బండి సంజయ్

ప్రజా జ్యోతి, సిద్దిపేట

ముఖ్యమంత్రి రేవంత్.. ప్రధాని గురించి మాట్లాడే ముందు ఒక్కసారి ఆలోచించుకోవాలని హితవు పలికారు కేంద్రమంత్రి బండి సంజయ్. దేశ ప్రధాని ఎవరైనా ఆయనను బాధ్యతతో గౌరవించాలి. కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఏ కులం, ఏ మతం అనేది రేవంత్ రెడ్డి చెప్పాలి అని డిమాండ్ చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్ తాజాగా ఓ కార్యక్రమంలో మీడియాతో మాట్లాడుతూ.. 'మన దేశ ప్రధాన మంత్రిని ఎవరైనా గౌరవించాలి. రేవంత్ బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారు. మోదీ కులాన్ని బీసీ జాబితాలోకి చేర్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే. - మిగతా2లో

## ముగ్గురు మంత్రులు ఉండి కూడా వేస్ట్... రాజీనామా చేయాలి

- ఖమ్మం జిల్లాలోని ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలన్న కవిత
- అభివృద్ధిలో వీరు చేసిందేమీ లేదని విమర్శ
- టీడీపీ, బీజేపీ పొత్తు వల్ల ఏపీకి అన్ని అనుమతులు వస్తున్నాయని వ్యాఖ్య

2

# ఇజ్రాయెల్‌లో తెలుగువారి ఇక్కట్లు

## నెలలో సగం రోజులు కూడా పనులు దొరకని దుస్థితి

- ఉపాధి కోసం వెళ్లిన నిరుద్యోగులు.. పనులు దొరక్క నానా తంటాలు
- టామ్‌కామ్ ద్వారా పెద్ద ఎత్తున వీసాలు పొందిన నిరుద్యోగులు
- నిర్మాణ రంగంలో భారతీయులను పనిలోకి తీసుకోవడానికి నిరాకరిస్తున్న చైనా కాంట్రాక్టర్లు
- సమస్య తీవ్రతను ఇజ్రాయెల్‌లోని భారత రాయబార సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళితే వారు కూడా చేతులు ఎత్తేసినట్టు సమాచారం



ప్రజా జ్యోతి, హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం దళారీ వ్యవస్థను రూపుమాపడానికి ప్రవేశపెట్టిన టామ్‌కామ్ ద్వారా ఇజ్రాయెల్ నిర్మాణ రంగంలో ఉపాధి కోసం వెళ్లిన నిరుద్యోగులు.. అక్కడ పనులు దొంక్క తీవ్రఇక్కట్లు పడుతున్నారు. ఇజ్రాయెల్ లోని నిర్మాణరంగంలో పెద్ద ఎత్తున కాంట్రాక్టర్లు చైనాకు చెందినవారు కావడంతో భారతీయ కార్మికులు అనగానే పనులు లేవంటూ తిప్పి పంపుతున్నారంటూ కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే నిర్మాణ రంగంలో మల్టిపుల్ నైపుణ్యాలు లేని కారణంగానే వారికి పనులు నిరాకరిస్తున్నట్టు తెలుస్తోంది. సమస్య తీవ్రతను ఇజ్రాయెల్‌లోని భారత రాయబార సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళితే వారు కూడా చేతులు ఎత్తేసినట్టు సమాచారం. తాము పని కల్పించలేమంటూ కార్మికులే పని వెతుక్కోవాలని వారు సూచిస్తున్నట్టు బాధితులు వాపోతున్నారు. కార్మికులు వెళ్లిన కన్‌స్ట్రక్షన్ కంపెనీ పరిధిలో పనులు దొరకని పక్షంలో ఆ కంపెనీని వదిలి బయటకు వెళ్లి రెఫ్యూజీలుగా పని చేసుకుందామంటే ఇజ్రాయెల్ దేశ చట్టాలు కఠినంగా ఉన్నాయి. దీంతో ఆ - మిగతా12లో

## ఓబీసీ ముసుగులో మోదీ బీసీలకు చేసిందేమీ లేదు

- బీజేపీ నేతలకు పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ కౌంటర్
- కేంద్రమంత్రి బండి సంజయ్ ఏదేదో మాట్లాడుతున్నారు
- బీసీల మీద బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే జన గణనతో పాటు కుల గణన చేయాలి
- కుల గణన రీ సర్వే పూర్తి అయ్యాక చట్టం చేస్తాం



ప్రజా జ్యోతి, హైదరాబాద్

పుట్టుకతో బండి సంజయ్ ఓబీసీ, పుట్టుకతో మోదీ బీసీ కాదని.. ఓబీసీ ముసుగులో మోదీ బీసీలకు చేసిందేమీ లేదంటూ టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. కుల గణన దేశ చరిత్రలో నిలిచిపోయే అంశం. రేవంత్ మాటలకు బీజేపీ నేతలు హైరానా పడుతున్నారు. కేంద్రమంత్రి బండి సంజయ్ ఏదేదో మాట్లాడుతున్నారంటూ మహేష్ గౌడ్ దుయ్యబట్టారు. బీసీల మీద బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే జన గణనతో పాటు కుల గణన చేయాలి. కుల గణన రీ సర్వే పూర్తి అయ్యాక చట్టం చేస్తాం. 9వ షెడ్యూల్ చట్ట సవరణ చేసి దేశంలోని బీసీలకు కేంద్రంలో ఉన్న బీజేపీ మేలు చేయాలి. సీఎం రేవంత్.. మోదీ కులం గురించి తప్పుగా మాట్లాడలేదు.. అమిత్ షా కూడా దీనిని అంగీకరించారు. 24-7-1994న ఓసీ నుంచి ఓబీసీలలో చేర్చారు. గాంధీ కుటుంబం త్యాగాలు మర్చిపోయి బీజేపీ నేతలు మాట్లాడుతున్నారు. బీజేపీ నేతలు దేశం కోసం ఏం త్యాగం చేశారు?. రాహుల్ గాంధీ కులం దేశ ప్రజలకు తెలుసు. - మిగతా2లో

# ముంచుకొస్తున్న జనాభా సంక్షోభం



ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో నిరుద్యోగం పెచ్చురిల్లుతోంది. సరైన సంపాదన అవకాశాలులేక ప్రజలు పేదరికంలోకి నెట్టివేయబడుతున్నారు. దానికితోడు కొన్నిదేశాల్లో పెరుగుతున్న జనాభా ఆయా ప్రాంతాల అభివృద్ధికి సవాలుగా మారుతుంటే.. యూరప్‌లాంటి ఇంకొన్ని ప్రాంతాల్లో తగ్గుతున్న జనాభా భవిష్యత్తులో శ్రామికశక్తి లోటును సూచిస్తోంది. జనన రేటు, వృద్ధాప్యం, వలసలు, ఆర్థిక మార్పులు వంటి వివిధ అంశాలతో 2100 నాటికి యూరప్ జనాభా భారీగా తగ్గిపోతుందని కొన్ని సర్వేలు అంచనా వేస్తున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి జనాభాను ఆకర్షించేందుకు, స్థానికులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చేసేందుకు యూరప్ దేశాలు కొన్ని ప్రత్యేక వెసులుబాట్లు కల్పిస్తున్నాయి. అసలు యూరప్‌లో ఈ పరిస్థితులు నెలకొనేందుకుగల కారణాలను నిపుణులు విశ్లేషిస్తున్నారు.

యూరప్ 2100 నాటికి ప్రపంచంలోనే అత్యధిక వృద్ధాప్య జనాభా ఉన్న ప్రాంతాల్లో ఒకటిగా ఉంటుందని అంచనా. ఆరోగ్య సంరక్షణలో పురోగతి వల్ల వృద్ధుల నిష్పత్తి గణనీయంగా పెరుగుతుంది. ఇప్పటికే జర్మనీ, ఇటలీ, స్పెయిన్ వంటి దేశాల్లో భారీగా వృద్ధులు పెరుగుతున్నారు. దేశ ఉత్పాదకతలో పెద్దగా పాలుపంచుకోని ఈ జనాభా వల్ల సామాజిక సంక్షేమ వ్యవస్థలు, ఆరోగ్య సంరక్షణ మౌలిక సదుపాయాలు, పెన్షన్ పథకాలపై తీవ్ర ఒత్తిడి పెరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు, వృద్ధాప్య సమాజానికి మద్దతు ఇవ్వడానికి సమగ్ర విధాన సంస్కరణలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.

**తగ్గుతున్న జననాల రేటు**

అనేక యూరప్ దేశాల్లో జననాల రేటు క్షీణిస్తోంది. ఈ ధోరణి రాబోయే దశాబ్దాల్లో అధికంగా ఉంటుందని భావిస్తున్నారు. మారుతున్న సామాజిక నిబంధనలు, ఆర్థిక ఒత్తిళ్లు, జీవనశైలి వంటి అంశాలు ఈ తగ్గుదలకు దోహదం చేస్తాయి. దాంతో భవిష్యత్తులో గ్రీస్, పోర్చుగల్, హంగేరి వంటి దేశాలు స్థిరమైన శ్రామిక శక్తిని నిర్వహించడంలో సవాళ్లను ఎదుర్కోవచ్చు. ఇది కార్మికుల కొరతకు, ఆర్థిక సంక్షోభానికి దారితీస్తుంది. దీన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు అధిక జనన రేటుకు అవసరమయ్యే విధానాలను అమలు చేయాలి. యువతకు, పనిచేసే తల్లిదండ్రుల కు మద్దతుగా నిలిచేందుకు వినూత్న పరిష్కారాలను అన్వేషించాలి.

**వలసలే శరణ్యం?**

2100 నాటికి యూరప్ జనాభాపై వలసలు కీలక పాత్ర పోషిస్తాయని అంచనా వేస్తున్నారు. శ్రామిక కొరత, జనాభా అసమతుల్యతలను పరిష్కరించడానికి వలస విధానాలు మరింత ప్రాముఖ్యతను సంతరించుకుంటాయి. ఫ్రాన్స్, యునైటెడ్ కింగడమ్, స్వీడన్ వంటి దేశాలు గణనీయమైన సంఖ్యలో వలసదారులను ఆకర్షించే ప్రయత్నాలు చేయాల్సి ఉంది. ఇది జనాభా పెరుగుదలకు, వైవిధ్యానికి దోహదం చేస్తుందని భావిస్తున్నారు. ఇప్పటికే కొన్ని ప్రాంతాలు ఈ దిశగా ప్రయత్నాలు సాగిస్తున్నాయి.

**స్పెయిన్:** గ్రామీణ ప్రాంతాల్లో జనాభా తగ్గుదలను పరిష్కరించేందుకు ఆయా ప్రాంతాల్లో నివసించాలనుకునేవారికి ప్రత్యేకంగా 3,000 యూరోలు(రూ.2.7 లక్షలు) అందిస్తుంది. పిల్లలతో ఉన్న కుటుంబాలు అదనపు బోనస్‌ను పొందవచ్చు.

**ఇటలీ:** ఇటలీ తన ప్రాంతాల్లో తిరిగి జనావాసాన్ని పెంచే కార్యక్రమాలను ప్రారంభించింది. మోలిస్, కాలాబ్రియా, సిసిలీ వంటి ప్రాంతాల్లో నివసించాలనుకునే కొత్తవారికి మూడు సంవత్సరాలకుగాను 28,000 యూరోలు(రూ.25.44 లక్షలు) అందిస్తుంది. దాంతోపాటు స్థానిక వ్యాపారాన్ని ప్రారంభించడానికి గ్రాంట్లు కూడా పొందవచ్చు. ఒక యూరో(సుమారు రూ.91) కంటే తక్కువకు గృహాలను కొనుగోలు చేసే అవకాశం కల్పిస్తుంది.

**గ్రీస్:** మారుమూల ద్వీపం అంటికైథెరాలో నివసించడానికి గ్రీస్ కొత్త నివాసితులను ఆకర్షించే ప్రయత్నాలు ప్రారంభించింది. అక్కడ నివసించాలనుకునే వారికి గృహ సహాయంతో పాటు ఏటా 3,000 యూరోలు(రూ.2.7 లక్షలు) వరకు గ్రాంట్లను అందిస్తుంది. ఈ చొరవ వల్ల ఆ ద్వీపం సంస్కృతిని పరిరక్షించడం లక్ష్యంగా పెట్టుకుంది.

**ఐర్లాండ్:** ఐర్లాండ్ ద్వీపాల్లో నివసించడానికి ఇష్టపడేవారికి గృహ పునరుద్ధరణ, పునరావాస గ్రాంట్ల కోసం ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారు.

**పట్టణీకరణ, ప్రాంతీయ అసమానతలు**

పట్టణీకరణ పెరుతున్న నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఉపాధికోసం, ఇతర కారణాల వల్ల లండన్, పారిస్, బెర్లిన్ వంటి ప్రధాన నగరాల్లో నివసిస్తున్నారు. ఇవి ఆర్థిక కార్యకలాపాలు, సాంస్కృతిక వైవిధ్యానికి కేంద్రాలుగా ఉన్నప్పటికీ ప్రాంతీయ అసమానతలకు దారితీస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాలు జనాభా, ఆర్థిక క్షీణతను ఎదుర్కొంటున్నాయి. ప్రాంతీయ అభివృద్ధిని ప్రోత్సహించడం, మౌలిక సదుపాయాలపై పెట్టుబడులు పెట్టడం, తక్కువ జనాభా ఉన్న ప్రాంతాల్లో అవకాశాలను పెంపొందించడం ద్వారా ఈ అసమతుల్యతలను పరిష్కరించాలి.

**సాంకేతిక పురోగతి, భవిష్యత్తు అవకాశాలు**

యూరప్ భవిష్యత్తు జనాభాను పెంపొందించడంలో సాంకేతిక పురోగతి కీలక పాత్ర పోషిస్తుంది. ఆటోమేషన్, కృత్రిమ మేధస్సు, ఆరోగ్య సంరక్షణలో పురోగతి శ్రామిక శక్తిని ప్రభావితం చేస్తాయి. ప్రభుత్వాలు, వ్యాపారాలు నూతన మార్పులకు అనుగుణంగా మారాలి. సాంకేతికంగా అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో అవసరమైన నైపుణ్యాలు, వనరులను పౌరులు కలిగి ఉన్నారో లేదో నిర్ధారించుకుని అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి.

## ఆ విద్యుత్ శాఖ ఏడీఈ ఆస్తుల విలువ రూ.100 కోట్లకు పైనే

హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో లంచం తీసుకుంటూ పట్టుబడిన విద్యుత్ శాఖ ఏడీఈ సతీశ్ రెడ్డి ఆస్తులు రూ.100 కోట్లకు పైగా ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. ఏడీఈ సతీశ్ రెడ్డి రూ.50 వేలు లంచం తీసుకుంటూ నిన్న ఏసీబీకి చిక్కాడు. దీంతో నిన్నటి నుండి ఆయన నివాసంలో, ఆయనకు సంబంధించిన ప్రాంతాల్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆయనకు రూ.100 కోట్లకు పైగా ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. హైదరాబాద్‌తో పాటు రంగారెడ్డి, కరీంనగర్ జిల్లాల్లో ఆయనకు స్థిరాస్తులు ఉన్నట్లు ఏసీబీ అధికారులు గుర్తించారు. 22 ఎకరాల వ్యవసాయ భూమి, ఖాళీ స్థలాలు, ఒక విల్లా, భవనాలు ఉన్నట్లు గుర్తించారు. ఈ స్థిరాస్తుల మార్కెట్ విలువనే రూ.100 కోట్లకు పైగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. అతని నివాసం నుండి బంగారం, నగదు, స్థిరాస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

## మహిళలు మద్యం ఎక్కువగా సేవించే రాష్ట్రాల్లో అసోం

మన దేశంలోని ఏ రాష్ట్రంలో మద్యం ఎక్కువగా తాగే మహిళలు ఉన్నారో మీకు తెలుసా? కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఇటీవల నిర్వహించిన ఒక సర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. మహిళలు మద్యం ఎక్కువగా సేవించే రాష్ట్రాల్లో అసోం ముందుంది. సర్వే ప్రకారం ఈ జాబితాలో మొదటి మూడు స్థానాల్లో ఈశాన్య రాష్ట్రాలే ఉన్నాయి. అత్యధికంగా మద్యం సేవించే రాష్ట్రాల్లో అసోం మొదటి స్థానంలో ఉండగా, ఆ తర్వాత వరుసగా మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్ ఉన్నాయి. దేశవ్యాప్తంగా 15-49 సంవత్సరాల వయస్సు గల మహిళల్లో సగటు మద్యపానం 1.2 శాతం ఉంది. అసోంలో ఇది 16.5 శాతం, మేఘాలయలో 8.7 శాతంగా ఉందని సర్వేలో వెల్లడైంది.

## రూ.99వేలకే లైఫ్‌టైమ్ పానీ పూరీ

వ్యాపారంలో పోటీని తట్టుకోవాలంటే వినూత్నంగా ఆలోచించడం సహా వినియోగదారులను ఆకట్టుకునే తెలివితేటలు ఉండాలి. సరిగ్గా అదే చేస్తున్నాడు మహారాష్ట్రలో ఆరెంజ్ సిటీగా పేరుపొందిన నాగ్‌పుర్‌కు చెందిన చిరువ్యాపారి. పానీపూరి తయారీలో, రెసిపీలో కొత్తదనం లేకున్నా వినూత్నమైన ఆఫర్లను ప్రకటించి సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాడు. ప్రస్తుతం నాగ్‌పుర్‌లో విజయ్ మెవాలాల్ గుప్తా ఔట్‌లెట్ చర్చనీయాంశంగా మారింది. రూ.99వేలు చెల్లిస్తే జీవిత కాలం ఎన్ని పానీపూరీలైనా తినొచ్చని విజయ్ మెవాలాల్ చెబుతున్నాడు. ఇప్పటికే ఇద్దరు ఈ ఆఫర్‌ను ఉపయోగించుకున్నారని తెలిపాడు. ద్రవ్యోల్బణం, ఏటా పానిపూరీల మీద పెట్టే ఖర్చుతో పోలిస్తే ఈ ఆఫర్ చాలా చవకని చెబుతున్నాడు. "రూ.99 వేల ఆఫర్‌పై స్పందన చాలా బాగుంది. నాగ్‌పుర్‌కు చెందిన ఇద్దరు వ్యక్తులు ఈ ఆఫర్‌ను ఎంచుకున్నారు. రెండు, మూడు నెలల నుంచి కూడా చాలా మంది ఈ ఆఫర్ గురించి వాకబు చేస్తున్నారు. రోజుకు గోల్‌గప్పా మీద రూ. 100 ఖర్చు పెడితే నెలకు రూ.3వేలు, ఏడాదికి రూ.36వేలు ఖర్చవుతుంది. 10ఏళ్లలో రూ.3 లక్షల 60వేలవుతుంది. కానీ మేము రూ.99వేలకే జీవిత కాలం తినేలా ఆఫర్‌ను ప్రకటించాం. ఈ ఆఫర్‌ను కష్టమర్లు ఇష్టపడుతున్నారు. తీసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు."

## ఓబీసీ ముసుగులో మోదీ బీసీలకు చేసిందేమీ లేదు

-మొదటిపేజీ తరువాయి

రాహుల్ గాంధీ కులం అడుగుతున్న మీరు దేశంలో కుల గణన చేసి ఆయన ఇంటికి వెళ్లి అడగండి. సోనియా గాంధీ ఇటలీలో పుట్టిన కానీ భారతీయతను పుణికి పుచ్చుకుంది. ఇప్పటికే డిల్లీ స్కాం బయట పడింది. పింక్ బుక్ ఓపెన్ చేస్తే ఇంకా ఎన్ని స్కాంలు బయట పడతాయో తెలియదు. అందుకే పింక్ బుక్ ఓపెన్ చేయొద్దని కవితకు సూచనలు చేస్తున్నా" అంటూ మహేష్ గౌడ్ ఎద్దేవా చేశారు.

## ముగ్గురు మంత్రులు ఉండి కూడా వేస్ట్... రాజీనామా చేయాలి

ఖమ్మంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆ పార్టీ ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సేవాలాల్ జయంతి వేడుకలు అధికారికంగా జరుగుతుండటం కేసీఆర్ చలవేనని చెప్పారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ ఇచ్చిన ఘనత కేసీఆర్ దేనని అన్నారు. కేసీఆర్ రాకముందు పేద ఇంటి ఆడపిల్లకు పెళ్లి చేయాలంటే ఎంతో ఇబ్బంది పడేవారని... కేసీఆర్ వచ్చిన తర్వాత కళ్యాణలక్ష్మి పథకంతో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లను సులభతరం చేశారని చెప్పారు. ఖమ్మంలో పేరుకే ముగ్గురు మంత్రులు ఉన్నారని... అభివృద్ధిలో మాత్రం వీరు చేసిందేమీ లేదని కవిత విమర్శించారు. అభివృద్ధి చేయలేని ఈ ముగ్గురు మంత్రులు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిల్లర రాజకీయాలు చేస్తోందని అన్నారు. ప్రజల అంచనాలకు మించి కేసీఆర్ ప్రభుత్వం పని చేసిందని చెప్పారు. టీడీపీ, బీజేపీ పొత్తులో ఉండటం వల్ల ఏపీకి అన్ని అనుమతులు వస్తున్నాయని కవిత అన్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ కు అనుమతి వస్తే తెలంగాణకు చాలా నష్టమని చెప్పారు. కేంద్రం అనుమతి లేకుండానే ఏపీలో ప్రాజెక్టులు కడుతున్నారని అన్నారు. కళ్ల ముందే నీళ్లు వెళ్లిపోతున్నా... సీఎం సొంత జిల్లాలో ఒక్క తట్ట మట్టి కూడా ఎత్తిపోయలేదని విమర్శించారు. పోలవం ఏడు మండలాల కోసం తాము ఎంతో పోరాటం చేశామని చెప్పారు.

# మరోసారి సమగ్ర కులగణన సర్వే

-మొదటిపేజీ తరువాయి

నగరాల్లో వార్డు, డివిజన్ కార్యాలయాల్లోని ప్రజాపాలన సేవా కేంద్రాలకు వెళ్లి సమగ్ర కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చని సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. కార్యాలయాల్లో శిక్షణ పొందిన ఎన్యూమరేటర్లు అందుబాటులో ఉంటారన్నారు. కులగణన సర్వే వెబ్‌సైట్ https://seeepcsurvey.cgg.gov.in నుంచి అప్లికేషన్? ఫారం డౌన్‌లోడ్ చేసుకుని దానిని నింపి ప్రజాపాలన సేవా కేంద్రాల్లో అందజేయవచ్చని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల 56 వేల 323 కుటుంబాల వివరాలు గతంలో జరిగిన కులగణనలో నమోదు కాలేదని ఈ సందర్భంగా సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు.

**పేరు మార్చబడినది**

**చనమోలు వెంకట్రావు (పాత పేరు)** S/o చనుమోలు శేషగిరిరావు. ఇంటి నెంబర్: డి. బ్లాక్ -301, శుభమ్ రెసిడెన్సీ, గాజులరామారం, మండలం కుత్బుల్లాపూర్, జిల్లా మేడ్చల్, హైదరాబాద్, పిన్ కోడ్ 500055. అను నేను నా యొక్క పేరును **చనుమోలు వెంకట్రావు (కొత్త పేరు)** S/o చనుమోలు శేషగిరిరావుగా మార్చబడినది.

**KAILASH HILLS COLONY WELFARE ASSOCIATION**

(Regd. No. 6805/98)
Survey Nos. 281, 282, 283, 284, 288 & 295 Acres 32.10 Guntas, Gajularamaram, Quthbullapur Municipality & Mandal. R.R.Dist.

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలంగా ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా కైలాస్ హిల్స్ కాలనీ మహదేవపురం ఫేజ్-I, గాజులరామారం, కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ, మేడ్చల్ జిల్లా కాలనీ సభ్యులందరికీ మరియు ప్లాట్ ఓనర్స్‌కు తెలియజేయునది ఏమనగా తేది: 02-03-2025 ఆదివారం రోజున ఉ. 10.00 గంటలకు కాలనీ పార్క్ నందు జనరల్ బాడీ మీటింగ్ మరియు కొత్త కమిటీ ఎన్నుకోవడం జరుగును. కావున సభ్యులందరూ తప్పక హాజరుకాగలరని మనవి.

**ఇట్లు: కైలాస్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్**

ప్రెసిడెంట్
**శ్రీ పి. అశోక్ కుమార్**
9502680988

జనరల్ సెక్రటరీ
**శ్రీ వై. సతీష్**
9949432039

## ప్రభుత్వ పథకాలను లఘు చిత్రాల ద్వారా ప్రచారం

-మొదటిపేజీ తరువాయి

చేయాలని అధికారులకు చెప్పారు. లఘు చిత్రాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోందన్నారు. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ చుట్టూ శాటిలైట్ టౌన్‌షిప్‌లు నిర్మించాలని ఉపముఖ్యమంత్రి సూచించారు. మధ్యతరగతి ప్రజలకు ఎల్ఐజీ, ఎంఐజీ, హెచ్ఐజీ ఇళ్లు నిర్మించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. డిజిటల్ భూసర్వేకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వాడాలని సూచించారు. ప్రభుత్వ ఆఫీసు భవనాలపై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో రెవెన్యూ, హౌసింగ్, ఐ అండ్ పీఆర్ బడ్జెట్ ప్రతిపాదనలపై డిప్యూటీ సీఎం భట్టి సమీక్షించారు.

# ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందా




**మ్యూనిచ్:** ప్రపంచవ్యాప్తంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందనే వాదనతో తాను ఏకీభవించనని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. భారత్‌లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోందని, ప్రజాస్వామ్య దిశపై తాము ఆశాభావంతో జీవిస్తున్నామని చెప్పారు. ప్రజలంతా ఓటింగ్‌లో పాల్గొంటున్నారని చెప్పారు. ఇటీవల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఓటు వేసినట్టు తన వేలికి ఉన్న సిరా చుక్కను చూపించారు. గత ఏడాది సార్వత్రిక ఎన్నికలు కూడా భారత్‌లో జరిగాయని చెప్పారు. జర్మనీలోని మ్యూనిచ్‌లో ఫిబ్రవరి 14 నుంచి 16వ తేదీ వరకూ కొనసాగనున్న 61వ మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో జైశంకర్ పాల్గొన్నారు. నార్వే ప్రధాన మంత్రి జోనాస్ గహర్ స్టోర్, యూఎస్ సెనెటర్ ఎలిస్స స్లాట్కిన్, వార్సా మేయర్ రఫాల్ ట్రాస్కోవ్స్కి సైతం ప్యానల్ డిస్కషన్‌లో పాల్గొన్నారు. వెస్ట్రన్ డెమోక్రసీపై జైశంకర్ తన అభిప్రాయాలను వెల్లడిస్తూ, భారత్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మూడింట రెండు వంతుల అర్హులైన ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని, 70 కోట్లకు పైగా ప్రజలు ఓటు వేశారని తెలిపారు. ఒకే రోజులో ఓట్లు లెక్కించామని వివరించారు. భారత్‌లో ఎన్నికల ఫలితాలు విడుదలైన తర్వాత ఎలాంటి వివాదాలు ఉండవన్నారు. దశాబ్దం క్రితం కంటే 20 శాతం అధికంగా ప్రజలు ఓటింగ్ ప్రక్రియలో పాల్గొన్నారని చెప్పారు. "మేము చక్కటి జీవినం సాగిస్తున్నాం. ఓటింగ్ చక్కగా జరుగుతోంది. ప్రజాస్వామ్యంపై మేము ఆశావాద దిశగా పురోగమిస్తున్నాం. మా వరకూ ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది" అని అన్నారు. ప్రజాస్వామ్యం మన అవసరాలు తీర్చదని యూఎస్ సెనెటర్ అభిప్రాన్ని జైశంకర్ తిప్పికొడుతూ, ప్రజాస్వామ్య భారత్‌లో 800 మిలియన్ల మందికి పోషకారాన్ని అందిస్తున్నామని చెప్పారు. ప్రపంచంలోని కొన్ని ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం సమర్థవంతంగా పనిచేస్తుండగా, మరి కొన్ని ప్రాంతాల్లో సవాళ్లు ఎదురవుతున్న విషయాన్ని తాను అంగీకరిస్తానని అన్నారు. అన్ని ప్రాంతాలనూ ఒకే గాటన కట్టరాదని సూచించారు.

## రేవంత్.. రాహుల్ గాంధీ కులమేంటి?

-మొదటిపేజీ తరువాయి

దేశంలో 27 మంది బీసీ ఎంపీలను కేంద్ర మంత్రులుగా ప్రధాని మోదీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన సర్వే ప్రకారం 46 శాతం బీసీలు ఉన్నట్లు చెప్పారు. రాష్ట్రంలో ఎంత మంది బీసీలను మంత్రులుగా చేశారు?. అగ్రవర్ణాల్లో పేదలను మోదీ గుర్తించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీది ఏ కులం, ఏ మతం అనేది రేవంత్ రెడ్డి చెప్పాలి. రాహుల్ కుటుంబం గురించి చర్చ జరగాలి. కొరివితో తల గోక్కోవడం అంటే ఇదే. రాహుల్ గాంధీ కులం, మతం, దేశం మీద.. మూడు ఎమ్మెల్సీ ఎన్నికలకు వెళ్దామా?. ఆరు గ్యారంటీలు అమలు చేయకుండా డైవర్షన్ చేయడానికే ఈ చర్చ పెడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఆరు గ్యారంటీలపై మాట్లాడటం లేదు. 317 జీవోపై మాట్లాడింది కేవలం బీజేపీ మాత్రమే. నిరుద్యోగ మార్చ్ చేసింది బీజేపీనే పార్టీనే. ఉద్యోగుల కోసం మేము పోరాటం చేశాం. పది శాతం ముస్లింలను తీసివేసి బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రానికి పంపితే మోదీని ఒప్పిస్తాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కేటాయించిన స్థానాలలో ముస్లింలే గెలిచే ప్రమాదం ఉంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరుగుతోంది. ఘోరమైన తప్పిదాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తోంది. కుల గణన సక్రమంగా చేస్తే రీ సర్వే ఎందుకు చేస్తారు?. కాంగ్రెస్ కుల గణన తప్పుల తడకగా ఉందన్నారు. ఇదే సమయంలో బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ అసంతృప్తి వ్యాఖ్యలపై బండి సంజయ్ స్పందించారు. ఈ క్రమంలో బండి సంజయ్ మాట్లాడుతూ..'వ్యక్తి కోసం పార్టీ రూల్స్ మారవు. పార్టీ అంతర్గతవిషయాల్లో కులాలు చూడరు. ఒక్క వ్యక్తిని ఉద్దేశించి పార్టీ నిర్ణయాలు మార్చుకోదు. ఏదైనా సమస్య ఉంటే పార్టీ దృష్టికి తీసుకెళ్లాలి. ఇలా బహిరంగంగా మాట్లాడటం కరెక్ట్ కాదు. రాజా సింగ్ మా పార్టీ ఎమ్మెల్యే ఆయనతో రోజు మాట్లాడతాను' అని అన్నారు.

## రాష్ట్రంలో రెండు బహిరంగ సభలు

-మొదటిపేజీ తరువాయి

చెప్పారు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తామన్నారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై కమిషన్ అధ్యయనం చేస్తోందని సీఎం వివరణ ఇచ్చారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో రాజకీయ జోక్యం లేదన్నారు. ఏకసభ్య కమిషన్ నివేదికను యథాతథంగా అమలు చేస్తామని వెల్లడించారు. కులగణన అమలుకు కమిటీ లేదా కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. ఆ కమిటీ లేదా కమిషన్ ఇచ్చే నివేదికను చట్టరూపంలోకి తెస్తామని మాటిచ్చారు. ప్రత్యేక అసెంబ్లీ సెషన్ పెట్టి చట్టరూపంలోకి తెస్తామన్నారు. ఇప్పటివరకు దేశంలో ఏ రాష్ట్రమూ కులగణన చేయలేదని, తెలంగాణ కులగణన దేశానికే రోడ్‌మ్యాప్ అని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రాహుల్ గాంధీతో భేటీ, మీడియాతో ఇష్టాగోష్ఠి ముగిసిన అనంతరం సీఎం రేవంత్ హైదరాబాద్ బయలుదేరారు.

**రాహుల్ గాంధీతో చర్చ**

దిల్లీ పర్యటన సీఎం రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీతో చర్చించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణపై రాహుల్ గాంధీతో చర్చలు జరిపారు. రాష్ట్రంలో 2 బహిరంగ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఒక బహిరంగ సభకు హాజరుకావాలని కావాలని సీఎం కోరారు. ఈసారి ఆన్‌లైన్ వ్యవస్థ, టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ గురించి రాహుల్‌గాంధీకి వివరించానని చెప్పారు. ఎస్సీ వర్గీకరణ కమిషన్ కడువు పెంచినట్లు తెలిపామన్నారు. బడ్జెట్ సమావేశాల్లో చట్టం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

**ఎప్పటికీ వేలెత్తి చూపించే పరిస్థితిని తెచ్చుకోనని వ్యాఖ్య**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఢిల్లీలో మీడియా ప్రతినిధులతో పిచ్చాపాటిగా మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ, తాను అందరికీ నచ్చాలనేమీ లేదని, కొందరికి నచ్చవచ్చు, ఇంకొందరికి నచ్చకపోవచ్చని అన్నారు.

## ఘనంగాలిసేవాలాల్ జయంతి,



**నార్నూర్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి ) :** మండల కేంద్రంలోని విజయ్ నగర్ కాలనీలో నిర్వహించిన జగద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో లిసర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి, సేవాలాల్ జయంతి ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి బాణోత్ గజనంద్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంప్రదాయ భోగ్ బండార్కవిత్వం నిర్వహించారు. సేవాలాల్ మహారాజ్ అడుగుజాడలో అన్నారు కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాదవ్ శ్రీరామ్, బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు రెడ్డి నాయక్, జేఏసీ మాజీ చైర్మన్ రాథోడ్ ఉత్తమ్, ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు వసంత్ ఆడే, యశ్వంత్ రావు చవాన్,మాజీ ఉపసర్పంచ్ చవాన్ మహేందర్, పిసా చైర్మన్ సికిందర్, రాథోడ్ దిలీప్, నారాయణ, హరిచంద్, బిజెపి మండల అధ్యక్షుడు బిక్షపతి, రాథోడ్ ఫకీరా నాయక్, శివాజీ పటేల్, అనిల్ నాయక్, , రాథోడ్ సుభాష్, మాజీ ఎంపిటిసి రమేష్, తదితరులు పాల్గొన్నారు


## ఆశ్రమ పాఠశాలలో ఘనంగా సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి




**నార్నూర్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి ):** మండలంలోని ఆశ్రమ ఉన్నత పాఠశాల తాడేహత్నూర్ లో నిర్వహించిన జగద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలి రామ్ రాథోడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంప్రదాయ భోగ్ బండార్ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయులు కుమ్ర తనజీ, ఉపాధ్యాయులు, కోడిపక సతీష్,సంజయ్ జాదవ్,ఏస్ ఆర్ పి జాదవ్ రాజా బాబు,వార్డెన్ అమిత్ కుమార్, సి ఆర్ టి వసంత, కంప్యూటర్ ఐ సి టి మిలింద్ కాంబ్లే, బోధినేతర సిబ్బంది ఏ ఎన్ ఎం శ్రీలత, కాంబ్లే సురేష్, రాథోడ్ మాన్ సింగ్ మరియు విద్యార్థులు ఉన్నారు

## శ్రామినేర్ శిబీర్ పోస్టర్ల విడుదల






### జేత్వాన్ బుద్ధ విహార్ వాంకిడి

**వాంకిడి, ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి):** కొమురం భీం ఆసిఫా బాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రంలోని మార్చ్ 3 నుండి 9 వరకు నిర్వహించే బౌద్ధ దమ్మ దీక్ష శ్రామినేర్ శిబర్ పోస్టర్లను శనివారం వాంకిడి మండలంలో ని జేత్వాన్ బుద్ధ విహార్ లో బౌద్ధ సంఘం నాయకులు విడుదల చేశారు.భారతీయ బౌద్ధ మహా సభ, అంబేద్కర్ యువజన సంఘం,సిద్దార్థ యువజన సంఘం,రామబాయి మహిళ మండలి ఆధ్వర్యంలో 7 రోజుల శ్రామినెర్ శిబిర్ కొనసాగుతుందనీ భారతీయ బౌద్ధ మహా సభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్, అంబేద్కర్ యువజన సంఘం మండల ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ కుమార్ తెలిపారు.మహారాష్ట్ర లోని నాగపూర్ చెందిన బౌద్ధ గురు బాదంతే భిక్షు దమ్మా సారధి బృందం ఆధ్వర్యంలో 7 రోజులపాటు దీక్ష శిబిరం కొనసాగుతుందని, బుద్ధుడు చూపిన ఆశయ సాధనలో భాగంగా,ప్రపంచ శాంతి కొరకు ఈ శిబిరం నిర్వచడం జరుగు తుందని,వారం రోజుల పాటు వివిధ క్రతువులు కొనసాగుతాయని, సాధన,ఏకాగ్రత, నిష్ఠ నియమాలతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుందని వారు పెర్గొన్నారు.బుద్ధుడు ఈ ప్రపంచానికి అందిమిన పంచశీల,అష్టాంగ మార్గం 10పార మితలు,బౌద్ధ ధర్మ ఆచార,నియమాలను దీక్ష తీసుకున్న వారికి ఇందులో నేర్పడం జరుగుతుందని వారు తెలిపారు.ఇదిలా ఉండగా శ్రామనర్ శిబిరం కోనసాగే వారం రోజుల పాటు రాత్రి వెళ్లలో వివిధ సామాజిక ,సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. బౌద్ధ ధమ్మ దీక్ష శిబిరం కార్యక్రమాన్ని జిల్లా లోని బౌద్ధ బాంధావులు సద్వినియోగించుకోవాలని కమిటి సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో భారతీయ బౌద్ధ మహా సభ,మండల అధ్యక్షులు జైరాం ఉప్రె,అంబేద్కర్ సంఘం మండల ఉపాధ్యక్షులు దుర్గం హంస రాజ్,సమతా సైనిక్ దళ్ జిల్లా బాధ్యులు దుర్గం సందీప్, సమాజ అధ్యక్షులు విలాస్,రాజేంద్ర ప్రసాద్,నాయకులు రోషన్, విజయ్, శ్యామ్ రావు,అరుణ్, బలవంత్,ప్రతాప్, రమేష్, రాజేశ్వర్,దుర్గం మనోజ్,జాడే రమేష్,వివేక్,రమేష్,దీపక్ ,ప్రదీప్,రాకేష్,చరణ్ ఉప్రే,పోచల,అశోక్, జనార్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యాసరచన పోటీ



**కౌటాల ఫిబ్రవరి -15(ప్రజా జ్యోతి ) :** కొమురం భీం జిల్లా కౌటాల మండలంలోని కన్నెపల్లి గ్రామంలో గల MPUPS స్కూల్ విద్యార్థులకు ఈరోజు ఆ గ్రామ మాలి సంఘం యువజన అధ్యక్షుడు మోర్లె పాండురంగ్ విద్యార్థులను ప్రోత్సహించడం కోసం నేను సావిత్రిబాయి పూలే అనే అంశం పైన వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. ఇలా వ్యాసరచన పోటీ నిర్వహించడం పట్ల MPUPS%స్కూల్ యాజమాన్యం మరియు గ్రామ ప్రజలు పాండురంగ్ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నెపల్లి గ్రామ యువకులు మరియు MPUPS స్కూల్ యాజమాన్యం పాల్గొనడం జరిగింది.

# విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలి

### సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా

**జైనూర్ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూరు ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా అన్నారు. శనివారం జిల్లాలోని జైనూర్ మండలం పానపాటర్ ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించి పాఠశాల పరిసరాలు, విద్యార్థులకు నిర్వహించిన స్లిప్ టెస్టుల జవాబు పత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, ప్రభుత్వం చే నియమించబడిన నిష్ణాతులైన ఉపాధ్యాయుల ద్వారా పాఠ్యాంశాల బోధన జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో 10వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన గణిత సబ్జెక్టు స్లిప్ టెస్టులో విద్యార్థుల కాఫీయింగ్ జరిగిందని నిర్ధారించి ఈ విషయమై ఆరా తీయగా స్లిప్ టెస్ట్ కు సంబంధించి




ఒకరోజు ముందు నిర్వహించవలసిన సూపర్ విజన్ తరగతి నిర్వహించలేదని, విద్యార్థులచే పరీక్షలకు సంబంధించిన పాఠ్యాంశాల రివిజన్ కూడా చేయించలేదని తెలిసిందని తెలిపారు. ఈ నేపథ్యంలో పాఠ్యాంశాలకు సంబంధించి ఒక ప్రశ్నను బోధించాలని గణిత ఉపాధ్యాయుడికి సూచించగా సరిగ్గా విద్యార్థులకు వివరించలేకపోయాడని, తద్వారా సంబంధిత గణిత



ఉపాధ్యాయుడి పై తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమం, విద్యారంగ అభివృద్ధి కొరకు అనేక చర్యలు చేపడుతుందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గొట్టాలు పట్టుకొని తిరిగేవారు

# జర్నలిస్టులేనా ?

**ఆర్ ఎన్ ఐ లేని పత్రికల ఐడి కార్డుల**
**ఆర్ ఎన్ ఐ లేకుంటే పత్రిక కాదు పాంప్లెట్**
**కనీస డిగ్రీ అర్హత లేకుంటే రిపోర్టర్ రా లేక**
**దాదాపుగా 75 శాతం మంది అర్హత లేని వాళ్లే చలామణి**

**కొమరం భీం జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15 ప్రజాజ్యోతి :** వీళ్లకు సమస్యలు అసలే తెలియదు సమస్యలపై రాయడానికి రాదు వాళ్లకు ఓ అర్హత ఉండదు ఓ అక్షరం రాయడానికి రాదు ఒక సమస్య గుర్తించడం తెలియదు ఆర్ ఎన్ ఐ అనుమతులు లేని పత్రికలు పాంప్లెట్స్ వాటికి కూడా ఐడి కార్డులు సృష్టించి రిపోర్టర్ ను జాయిన్ చేసుకుంటూ సొమ్ము చేసుకోవడమేనా పాంప్లెట్లోకి కూడా రిపోర్టర్ ను పెట్టుకోవడం ఇప్పుడు సర్వసాధారణంగా మారింది మార్కెట్లో చాలా పత్రికలకు ఆర్ఎన్ఐ గుర్తింపు లేదు వాటిలో పని చేసే రిపోర్టర్లు అర్హత రిపోర్టర్లుగా పరిగణించబడతార ? జర్నలిస్ట్ అని చెప్పుకునే వారికి తగిన అర్హత ఉండాలి నేడు పూల బండి నడుపుకునే వారి నుండి పరిశ్రమల్లో పనిచేసే వారు కూడా జర్నలిస్టు అంటూ చెప్పుకో తిరుగుతున్నారు జర్నలిజం లో ఉండే వారు కనీస విద్యా అర్హత డిగ్రీ ఉండాలి అది కూడా సంస్థ ఐడి పొంది ఉండాలని




నియమాలు

ఉన్నాయి కనీసం న్యూస్ ఏ విధంగా రాయాలో తెలియని వారు కూడా జర్నలిస్టు అంటూ చెప్పు కోస్తున్నారు కొన్ని ప్రధాన పత్రికల్లో పనిచేసే వారు కనీసం 10వ తరగతి కూడా పాస్ కాని వాళ్ళు లేకపోలేదు ప్రభుత్వ స్థలాలు కొట్టేస్తున్నారు రిపోర్టర్ అని చెప్పుకోని తిరుగుతున్నారు వారికి కనీస విద్యార్హత లేకున్నా జర్నలిస్ట్ బోర్డు పెట్టుకొని ఫ్లాట్స్ మింగేయడమేనా నేడు జర్నలిజం లో నైతిక విలువలు లేకుండా పోతున్నాయి కనీసం విద్యా అర్హత లేని వారు సంస్థలకు డబ్బులు కట్టి అక్రిడేషన్ కార్డు కొనుక్కొని జర్నలిజం అంటూ తిరుగుతూ చులకన భావం తెస్తున్నారు అక్షరం విలువ తెలియని వారు కూడా జర్నలిస్టుగా కొత్త అవతారం ఎత్తుతున్నారు మరికొందరు వాట్సప్ బ్యాచ్ వాట్సాప్ గ్రూపులో వచ్చిన వార్తలు యధావిధిగా పెట్టి రిపోర్టర్ అంటూ వెర్రవీగిపోతున్నారు కనీసం వాట్సాప్ వార్తలు కూడా ఎడిట్ చేయరు జర్నలిజం పేరు నా చలామణిలో ఉన్నారని తెలుస్తుంది వార్తలు రాయలేని వ్యక్తులు టీవీల సంస్థల పేరు నా జర్నలిజం పేరును దిగజార్చు కుండా తగిన చర్యలు చేపట్టాలి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులు అనే పదం విలువలను పెంచాలి కనీసం డిగ్రీ హరత ఉన్న వాళ్లకు డిపిఆర్ఓల సమక్షంలో రాత పరీక్షలు నిర్వహించి పాసైన వారికి అక్రిడేషన్ కార్డు జారీ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలి

## వాంకిడి లో ఘనంగా సేవలాల్ మహారాజ్ జయంతి







**వాంకిడి, పీబ్రవరి 15 ( ప్రజా జ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండల కేంద్రం లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి కార్యక్రమనికి కాంగ్రెస్ పార్టీ మండల నారాయణ మాజీ జడ్పీటీసీ అజయ్ కుమార్, టౌన్ అధ్యక్షులు అనిల్, కాంగ్రెస్ నాయకులు దీపక్, జీవన్ ముఖ్య అతిధులు హాజరైనరు ఈ సందర్భంగా బంజార సంఘం వారు మాట్లాడుతూ బంజారాల అభివృద్ధి సంక్షేమం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహానుభావుడు శ్రీ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. వారి బోధనలు అందరికి స్పూర్తిదాయకమని, ఆ మహనీయుడు చూపిన ఆదర్శ మార్గంలో నడుస్తూ వారి ఆశయాలు కొనసాగించడమే ఆయనకు మనమందరం ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు.రాథోడ్ గులాబ్ ప్రసిడెంట్ విట్టల్ నాయక్ శంకర్ కారోబారి ప్రభాకర్ దావత్ రాథోడ్ నీలాబాయ్ బాబులల్ మాజీ సర్పంచ్ జాదవ్ శోభా రాజేశ్వర్ మాజీ ఉప సర్పంచ్ చవాన్ నాందేవ్ రాథోడ్ విట్టల్ రాథోడ్ గురనాథ్ ఆడే గోవింద్ జాదవ్ శివాజీ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ రేషన్ బియ్యం అక్రమ రవాణాపై వైరల్ ఆడియో రికార్డ్ అవాస్తవం పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయాలి

### ఆధారాలు లేకుండా ఆడియోలు, వీడియోలు వైరల్ చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

### కౌటాల సిఐ ముత్యం రమేష్

**సిర్పూర్(టి)ప్రజాజ్యోతి ఫిబ్రవరి15 :** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండ లంలోని బియ్యం స్మగ్లర్ల మధ్య జరిగిన సంభాషణ ఆడియో వైరల్‌గా మారింది. ఈ ఆడియోలో అధికారులకు డబ్బులు ఇచ్చినట్లు వారు చర్చించు కున్నారు.అయితే ఈ ఆరోపణల్లో నిజం లేదని, ఒకవేళ డబ్బులు తీసుకున్నట్లయితే అక్రమ రవాణా ను అడ్డుకునే ప్రయత్నం జరగక పోతుందని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో కొందరు అధికారుల ప్రమేయం ఉండి ఉండ వచ్చునని ఊహాగానాలు ఉన్నప్పటికీ,ప్రస్తుత అధికారులు కఠినంగా వ్యవహరిస్తుండడంతో స్మగ్లర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది. దీంతో,వీరు అధికారులపై తప్పుడు ప్రచారం చేసి వారిని మార్పిడి చేయించేందుకు యత్నిస్తున్నట్లు సమాచారం.తప్పుడు



ఆరోపణలపై కఠినచర్యలు కౌటాల సీఐ ముత్యం రమేష్ స్పందిస్తూ, "ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికి తమ అభి ప్రాయాలను వ్యక్తం చేసే హక్కు ఉంది. కానీ, ఈ హక్కును దుర్వినియోగం చేసి అధికారుల ప్రతిష్టను దిగజార్చేలా తప్పుడు ఆరోపణలు చేయడం చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్ శాఖను అప్రతిష్టపాలు చేసే వారిని ఉపేక్షించబోము," అని హెచ్చరించారు.అలాగే, అక్రమ రవాణాపై సమాచారం ఉంటే పోలీ సులకు తెలియజేయాలని, అత్యవసర సమయంలో 100కు కాల్ చేయాలని సూచించారు.ఈ ఘటన రేషన్ అక్రమ రవాణా దందాలకు ఎదురులేని సవాలుగా మారింది.

## వృద్ధ దంపతులకు ఆర్థిక సహాయం అందజేత

### మానవత్వం చాటుకున్న హోంగార్డ్


**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** రామకృష్ణాపూర్ పట్టణంలోని సింగరేణి ఏరియా హాస్పిటల్ సమీపంలో అటుకపురం రాజం, భార్య రాజేశ్వరి వృద్ధ దంపతులు దీనమైన పరిస్థితుల్లో జీవిస్తున్నారు. అటుకాపురం రాజం కూలి పని చేసుకుంటూ కాలం గడిపేవారు. అనుకోని ప్రమాదంలో అటుకాపురం రాజం కు వైద్యులు ఒక చేయి తొలగించారు.అప్పటి నుండి కొడుకు రాజశేఖర్ కూలి పని చేసుకుంటు కుటుంబాన్ని పోషించేవాడు. కాలం కాటేయడంతో కొడుకు రాజశేఖర్ సైతం ప్రమాదవశాత్తు మరణించడంతో ఆ దంపతులకు కడుపుకోత మిగిల్చింది. కూరగాయలు అమ్మి కుటుంబాన్ని పోషించుకుంటున్న రాజేశ్వరికి గత సంవత్సరం పక్షవాతం రావడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ నరకయాతన అనుభవిస్తున్నారు.మందమర్రి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న హోంగార్డ్ దాసరి శ్రావణ్ కుమార్ మీడియా ద్వారా వీరి విషయం తెలుసుకోని స్వచ్ఛంద సంస్థలకు, వృద్ధ దంపతులు ఆర్థికంగా ఎదుర్కొంటున్న సమస్యలను తెలియజేసి తాను దాతల సహకారంతో కలసి మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి సహకారంతో 8005 రూపాయల ఆర్థిక సహాయం, 75 కిలోల బియ్యం,సరుకులు´ంపతులకు అందజేయడం జరిగింది.

## మహా టీవీ న్యూస్ పేరుగల టిషర్ట్ లను అందించిన నియోజక వర్గ జర్నలిస్ట్ రిజ్వాన్ ఉల్లాఖాన్





**సిర్పూర్(టి)ప్ర ´ జా జ్యోతి ఫిబ్రవరి16:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, సిర్పూర్ (టి) మండల కేంద్రం లోని క్రికెట్ జట్టుకు శనివారం, మహా న్యూస్ పేరుతో ముద్రించిన టిషర్టులను అందించిన సిర్పూర్(టి) నియోజకవర్గ జర్నలిస్ట్ రిజ్వాన్ ఉల్లా ఖాన్.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ! మండల కేంద్రానికి చెందిన క్రికెట్ జట్లు క్రికెట్ మ్యాచ్ ఆడుతున్న సందర్భంలో సాధారణ వస్త్ర ధారణలో ఉండడం గమ నించిన జర్నలిస్ట్ రిజ్వాన్ ఉల్లా ఖాన్ తన సొంత డబ్బుతో జర్నలిస్టుగా విధులు నిర్వహిస్తున్న సమస్త ఎలక్ట్రానిక్ మీడియా మహాన్యూస్ పేరుతో ప్రింటింగ్ చేసి ముద్రించిన మహాన్యూస్ టీ షర్టులను క్రికెట్ జట్టుకు16 మందికి పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ.క్రికెట్ జట్లు ఆటపై దృష్టి సారించి వారి స్ఫూర్తిని ప్రోత్సహిస్తూ,ధైర్యం కల్పిస్తూ,క్రికెట్ మ్యాచ్ తోపాటు వివిధ రకాల క్రీడలు శరీరానికి మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు.అదేవిధంగా మున్ముందు ఇలాంటి సేవా కార్య క్రమాలు మరెన్నో చేయడానికి నావంతుగా బాధ్యత యుతంగా ముందూ వరుసలో ఉంటానని అన్నారు. మహాన్యూస్ టీ షర్ట్ పంపిణీ కార్యక్రమం లో క్రికెట్ జట్లు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ సోషల్ మీడియా ఖాతాలపై అప్రమత్తంగా ఉండాలి..



**నిర్మల్ అర్బన్ ఫిబ్రవరి 15 ( ప్రజాజ్యోతి ) :** నిర్మల్ జిల్లా కలెక్టర్ పేరుతో ఉన్న నఖిలీ ఫేస్ బుక్ ఖాతాలను నమ్మవద్దని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పేరుతో కొందరు నఖిలీ ఫేస్బుక్ ఖాతాలను సృష్టించారని, ఆయా ఫేస్బుక్ ఖాతాలకు ఎట్టి పరిస్థితుల్లో స్పందించవద్దని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ పేరుతో, ఫోటోలతో ఉన్న ఫేస్ బుక్ ఖాతాలు నకిలీవని, ఈ నఖిలీ ఫేస్ బుక్ ఖాతాలపై ఇప్పటికే జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసి కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ నకిలీ సోషల్ మీడియా ఖాతాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# శేష దాసులవారిచే నిర్మితమైన శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో పవమాన హెూమం


**గద్వాల ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ సమీపంలో గల దేవరగట్టు మార్గంలో శేషదాస వరద శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో శనివారం గద్వాల కు చెందిన న్యాయవాది భీమ్సేన్ రావు ఆధ్వర్యంలో పవమాన హెూమం నిర్వహించారు.వేద పండితులు ప్రమోద్,ప్రసన్న,రమేష్,శశాంక దాస్ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య హెూమాన్ని నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు.ఈ సందర్భంగా భీమ్సేన్ రావు మాట్లాడుతూ,ఆంజనేయ స్వామి దేవాలయంలో పవమాన హెూమం నిర్వహించాలని కొన్ని ఏళ్లుగా భావించిన చేయలేదని ఈరోజు హెూమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు.అర్చకులు రమేష్ చారి మాట్లాడుతూ,చింతరేవుల అర్చకులు బీమ సేనాచారి వ్యవసాయ పొలంలో శ్రీ శేషదాసులువారిచే నిర్మితమైన ఆంజనేయస్వామి దేవాలయంలో మొదటిసారిగా పవమాన హెూమం నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ధరూరు పట్వారి అయిన శేషదాసులు పెద్ద చింత రావుల ఆంజనేయస్వామి వద్ద తపస్సు చేసి ఆయన అనుజ్ఞతో మల్దకల్ శ్రీ తిమ్మప్ప స్వామిని పూజించారు.ఇక్కడ సమీపంలోని దేవరగట్టుకు వెళ్తున్న సమయంలో ప్రజలు భయపడి ఇక్కడ రాకపోవడం గమనించి స్వామివారు అంగార తో ఆంజనేయస్వామిని ఒక శిలపై ఆకారము వేసి తపోశక్తితో స్వామిని ఆవిర్భవింప చేశారు.దానితో అక్కడ సంచరించే బ్రహ్మ రాక్షసినీ ఆంజనేయ స్వామి తరిమి కొట్టాడని చరిత్ర చెబుతున్నది.శేషదాసులు 41 రోజులపాటు దేవరగట్టు పై మౌనకాష్ట దీక్ష నిర్వహించి స్వామి సాక్షాత్కారం పొందారనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు,దీరేంద్ర దాస్,శ్రీకాంత్ జోషి హర్ష,శ్రీప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బాలిక ఉన్నతమైన శిఖరాలు చేరాలంటే చదువుతోనే సాధ్యం

**– జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి**



**వనపర్తి టౌన్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** ప్రతి బాలిక ఉన్నతమైన శిఖరాలు చేరాలంటే చదువుతోనే సాధ్యమని అది వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి పేర్కొన్నారు. శ్రీరంగాపూర్ మ ఒడల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం మహిళా శిశు సంక్షేమ శాఖలోని జిల్లా మహిళా సాధికారిక కేంద్రం ఆద్వర్యంలో భేటీ బచావో బేటి పడావో దశాబ్ది వేడుకలలో భాగంగా అమ్మాయిల పేరు మీద మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి మాట్లాడుతూ అమ్మాయికి చదువు చెప్పు ఆమె ప్రపంచాన్ని మారుస్తుందనీ అన్నారు. ప్రతి బాలిక ఉన్నతమైన శిఖరాలు చేరాలంటే చదువుతోనే సాధ్యమని అది వజ్రాయుధంగా ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరు కూడా బాలిక యొక్క విద్యను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. చెట్టు ఏ విధంగా భవిష్యత్తులో పర్యావరణానికి, మనిషి జీవనానికి ఉపయోగపడుతుందో అమ్మాయి చదువు కూడా కుటుంబానికి, సమాజానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని అటవీశాఖ యొక్క సహకారంతో పాఠశాల ఆవరణలో అమ్మాయిల పేరు మీద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కే సుధారాణి, అటవీశాఖ సెక్షన్ ఆఫీసర్ రాణి, డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్, సూపర్వైజర్ వినోద, ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రెటరీ కిషన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ లోకి దూసుకెళ్లిన మౌంట్ బిసిల్ స్కూల్ బస్సు





**-విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం**

**ఆగ్రహంతో ఆందోళన దిగిన విద్యార్థుల తల్లిదండ్రులు**

**జడ్చర్ల : ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :** విద్యార్థులను పాఠశాలకు తీసుకెళుతున్న ప్రైవేటు పాఠశాల బస్సు డ్రైనేజీలోకి దూసుకు వెళ్ళింది పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి బస్సు ఢీకొని ఉండుంటే పెను ప్రమాదం సంభవించేది అదృష్టవశాత్తు విద్యుత్ స్తంభానికి బస్సు తాకకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. దీంతో విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఒకసారిగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళనకు దిగారు.జడ్చర్ల పట్టణంలోనో సాయి నగర్ కాలనీలో మలుపు వద్ద అతివేగంగా వెళ్తూ మౌంట్ బాసిల్ ప్రైవేటు పాఠశాలకు చెందిన బస్సు ఒక్కసారిగా డ్రైనేజీలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదం చోటుచేసుకున్న ఘటన ప్రాంతంలో పక్కనే విద్యుత్ స్తంభం ఉండడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాద సమయంలో బస్సులో 35 మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకపోవడంతో అందరూ ఊపిరి పీలుచుకున్నారు. విషయం తెలుసుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఘటన స్థలానికి చేరుకొని పాఠశాల బస్సు ముందు ఆందోళనకు దిగారు. గత ఏడాది కూడా ఇదే పాఠశాలకు చెందిన బస్సు మహబూబ్ నగర్ వెళ్లే ప్రధాన రహదారి పై రోడ్డు ప్రమాదానికి గురి కావడంతో పలువురు విద్యార్థులకు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. తాజాగా మరో మరో ఇదే స్కూల్ బస్సు విద్యార్థుల బస్సే ప్రమాదానికి గురి కావడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు ఉండడంతో మధ్యాహ్నం నుండి తమ పిల్లలను పాఠశాలకు తీసుకువెళ్లే సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుందని ప్రమాద విషయం పాఠశాల యాజమాన్యానికి తెలిపిన కూడా ఎలాంటి స్పందన లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

# పరీక్షల సమయం, విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టండి



**ప్రజా జ్యోతి ఫిబ్రవరి/15:** ఈరన్న ప్రధానోపాధ్యాయులు MPPS మురహరిదొడ్డితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తల్లిదండ్రులు–ఉపాధ్యాయుల (PTM) సమావేశంలో భాగంగా ఈరోజు 15.02.2025 స్థానిక మ ఒడల పరిషత్ మురహరిదొడ్డి పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో తల్లిదండ్రులను ఉద్దేశిస్తూ గౌరవ ప్రధానోపాధ్యాయులు సూచించిన అంశాలు.ఇప్పుడు పరీక్షల సమయం కాబట్టి విద్యార్థులను గైర్హాజర్ కాకుండా రోజు పాఠశాలకు పంపండి. యంగ్ ఆరేటర్ క్లబ్ లో భాగంగా విద్యార్థులు వారు నేర్చుకున్న అంశాలను తల్లిదండ్రుల ముందు ప్రదర్శించడం జరిగింది. విద్యార్థులు ఇంటిదగ్గర హెూంవర్క్ చేస్తున్నారా లేదా ఉపాధ్యాయులు ఇంటి పని ఇస్తున్నారా లేదా చూసుకోండి. స్టడీ అవర్ నిర్వహిస్తున్న విషయం గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు చెప్పడంతో వారు ఉపాధ్యాయులను మెచ్చుకోవడం జరిగింది. పిల్లలు సరిగ్గా చదవకపోయినా, ఇంటిపని చేయకపోయినా ఉపాధ్యాయులను స్వయంగా కలిసి తెలియజేయాలి. ఈ సమావేశంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈరన్న. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షులు మతి.పార్వతమ్మ, గ్రామ మాజీ సర్పంచ్ దేవేంద్రప్ప ఉప సర్పంచ్ తిమ్మప్ప గారు మరియు మాజీ వార్డ్ మెంబర్లు,తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు యం.ఆర్.అజయ్ . గ్రామ విద్యా వాలంటీర్. లక్ష్మి పాల్గొనడం జరిగింది.

# గ్రామీణ రోడ్లకు మరమ్మతులను చేపట్టాలి



**– అన్ని గ్రామాల రోడ్లు గుంతల మయం**

**– ప్రజలు ఇబ్బందులు పట్టించుకోని ఆర్ అండ్ బి అధికారులు**

**– సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్**

**చేవెళ్ల ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):**చేవెళ్ల డివిజన్ లోని అన్ని గ్రామాలకు వెళ్లే రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపాలిటీలో ముఖ్య నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ పాల్గొని మాట్లాడుతూ... అన్ని గ్రామాల రోడ్లు పూర్తిగా గుంతల మయం అయ్యాయని అనేక ప్రమాదాలు జరిగిన ఆర్ అండ్ బి అధికారులు ప్రజల బాధలను పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. చేవెళ్లలో ఆర్ అండ్ బి అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అన్ని గ్రామాలకు యుద్ధప్రాతిపదికన రోడ్లు కొత్తవి వేయాలని కోరారు.పది సంవత్సరాల నుంచి ఆర్ అండ్ బి అధికారులు రోడ్ల మరమ్మత్తులను చేపట్టలేదని ఇప్పుడు రోడ్ల మరమ్మత్తు కోసం10 కోట్ల నిధులు మంజూరైన సందర్భంగా వెంటనే మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ట్రాన్స్పోర్ట్ యూనియన్ చేవెళ్ల మండల అధ్యక్షులు కిష్టయ్య, ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, వెంకటయ్య, సురేష్, మాల సురేష్, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గుణాత్మక విద్య అందించాలంటే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపడాలి

**... జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి , జనవరి 15 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** గుణాత్మక విద్య అందించాలంటే పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపర్చాలని ,అందుకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సమర్థంగా వినియోగించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు.ఐసీసీ సమావేశ మందిరంలో శనివారం పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, మండల విద్యాశాఖ అధికారులు, ఎంపిక చేసిన పాఠశాలల ప్రధానోపాధ్యాయుల తో పాఠశాలల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు .ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పీఎం శ్రీ పథకం కింద 44 పాఠశాలలు ఎంపికైనాయని ,ఎంపికైన పాఠశాలల్లో పీఎం శ్రీ పథకం కింద మంజూరైన నిధులతో క్రీడలు,నైపుణ్యాభివృద్ధికి వినియోగించాలని అధికారులకు సూచించారు. సర్వశిక్షాభియాన్ , పీఎం శ్రీ పథకం, నిధులతో పాఠశాలల అభివృద్ధి పనులు హెూలిస్టిక్ గా అభివృద్ధి చేయాలని అన్నారు . జిల్లా లో పాఠశాలల అభివృద్ధి విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేలా ఉండాలని కలెక్టర్ సూచించారు. పీఎం శ్రీ పథకం కింద వచ్చిన నిధులను తరగతి గదుల నిర్మాణం, కిచెన్ గార్డెన్, ఫీల్డ్ విజిట్, ఎల్ఈడీ లైటింగ్, లైబ్రరీ అభివృద్ధి, మరుగుదొడ్లు, తాగునీటి వసతి, ల్యాబ్ ఏర్పాట్లు, స్పోర్ట్స్ కిట్స్ ,వంటి తదితర అభివృద్ధి పనులకు వినియోగించాలని అధికారులకు సూచించారు . పాఠశాలల్లో అభివృద్ధి పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి కావాలని అన్నారు. నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తిచేయాలి. నిధుల వినియోగం పారదర్శకంగా ఉండాలి. అధికారులు సమన్వయం తో వేగంగా పూర్తీ చేయాలని పేర్కొన్నారు. ఈ పథకం కింద ప్రాధాన్యత గా బాలబాలికలకు సురక్షిత, శుభ్రమైన వాతావరణం కల్పించడం, పర్యావరణహిత మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం , టెక్నాలజీ ఆధారిత బోధన అభ్యాస పద్ధతులను అందుబాటులోకి తేవడం , క్రీడలు, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలను లక్ష్యాలు గా చేర్చడం జరిగిందన్నారు . సర్వశిక్షాభియాన్,పథకం జిల్లాలోని పాఠశాలలకు స్పోర్ట్స్ మెటీరియల్ ,పరికరాలు వంటి మెటీరియల్ కొనుగోలు చేసి స్టాక్ రికార్డ్స్ లో నమోదు చేయాలని తెలిపారు . ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని నిత్యం సమీక్షిస్తూ, ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా పూర్తీ చేయాలని సూచించారు.

# ఉపాధ్యాయుల కృషి అభినందనీయం





**ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15 2025 :** కృష్ణ ఫిబ్రవరి 15 మండలం ముడుమాల గ్రామ ప్రాథమిక పాఠశాల పిటియంలో విద్యార్థుల తల్లిదండ్రులు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశానుసారం ప్రతి నెల మూడవ శనివారం నిర్వహించే పేరెంట్స్ టీచర్స్ మీటింగ్(పిటియం)లో, భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు భారతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ ఆధ్వర్యంలో చర్చించిన అంశాలు..విద్యార్థుల సామర్థ్యాల అభివృద్ధి, గ్రూపుల వారిగా వివరణ 40రోజుల ప్రణాళిక అమలు, తీసుకుంటున్న చర్యలువెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, తల్లిదండ్రుల సహకారం విద్యార్థుల హాజరు, గైర్హాజరీ సమస్యలు మధ్యాహ్న భోజనం తనిఖీ, బియ్యం నాణ్యతపాఠశాల అభివృద్ధిఉపాధ్యాయుల కొరత తదితర అంశాలపై సంపూర్ణంగా చర్చించారు.అదేవిధంగా విద్యార్థుల ఇంటి పని, రాత అంశాలు, వెనుకబడిన విద్యార్థుల గైర్హాజరీ గురించి తల్లిదండ్రులకు తెలియజేశారు.అనంతరం 1నుండి 5వ తరగతి విద్యార్థులను తెలుగు, ఇంగ్లీషు, గణితం, పరిసరాల విజ్ఞానం, ఆరోగ్యం పరిశుభ్రత తదితర విషయాలను వారి తల్లిదండ్రుల సమక్షంలో తరగతి గదులలో ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా బడి వాతావరణం, ఉపాధ్యాయుల కృషిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి కుమార్, జిందప్ప, విద్యార్థుల తల్లిదండ్రులు రామప్ప, మారెప్ప, మధు, గోపాల్, తిమ్మప్ప, మారెమ్మ, జయమ్మ, భీమమ్మ, లక్ష్మీ, తాయమ్మ, వెంకటమ్మ, ఆశమ్మ, మరియు సర్వీస్ పర్సన్స్ సోఫీ, శివమ్మ, మధ్యాహ్న భోజన సిబ్బంది పద్మమ్మ, సురేఖ, నర్సమ్మ, చాంద్ బీ, తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులు మత్తు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**యాంటీ నార్కోటిక్ డి.ఎస్.పి బుచ్చయ్య**



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి ):**భావి భారత పౌరులుగా ఎదగాల్సిన విద్యార్థులను కొన్ని అసాంఘిక శక్తులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించుకునేందుకు తమ వ్యాపార కార్యకలాపాలకు విద్యార్థులను ఎరగా వేసి వారి జీవితాలను మొగ్గలోనే తుంచి వేస్తున్నారని అలాంటి అసాంఘిక శక్తుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని యాంటీ నార్కోటిక్ డిఎస్పి బుచ్చయ్య విద్యార్థులకు సూచించారు.హయత్ నగర్ కల్ప బ్రాంచ్ శ్రీ చైతన్య పాఠశాలలో మాదకద్రవ్యాలు మత్తు పదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఒక కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ బుచ్చయ్య మాట్లాడుతూ కొందరు అపరిచిత వ్యక్తులు మనతో మాటలు కలిపి ఐస్ క్రీములు చాక్లెట్లు తినిపిస్తామంటూ మనతో పరిచయం పెంచుకొని దగ్గర అవుతారని ఇలాంటి వారి పట్ల విద్యార్థులందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మత్తు పదార్థాలు కలిపిన ఐస్ క్రీమ్లు చాక్లెట్లు మనకు తినిపిస్తారు, ఆ చాక్లెట్లు తిన్న వెంటనే మనలో ఏదో తెలియని కొత్త ఉత్తేజం మొదలై అదో వింత అనుభూతికి లోనవుతాము. అదే అలవాటుగా మారి మత్తు పదార్థాలకు బానిసలుగా మారిపోయి జీవితాలను నాశనం చేసుకుంటారన్నారు. ఈ అలవాటు వ్యసనంగా మారి మత్తు పదార్థాలు లేని జీవితమే లేదనే స్థాయికి వాళ్లు దిగజారి పోతారన్నారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు తినుబండారాలు తినమని బలవంతం చేస్తే తిరస్కరించాలని వారి వెంట ఒంటరిగా వెళ్లకూడదని ఇలాంటి వ్యక్తులు ఎదురైతే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు లేదా టోల్ ఫ్రీ నెంబర్ నెంబర్కు సమాచారం అందించాలన్నారు,ఇప్పటివరకు యువతను టార్గెట్ చేసిన ఈ ముఠా ఇప్పుడు విద్యార్థులను టార్గెట్ చేసి వారి జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఇలాంటి వారి పట్ల విద్యార్థులు జాగ్రత్తగాఉండాలన్నారు. విద్యార్థులభవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారి ప్రవర్తనపై తల్లిదండ్రులు ఎప్పుడు ఒక కన్నేసి ఉంచాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్ ఎస్సై జితేందర్ రెడ్డి శ్రీ చైతన్య పాఠశాల ఏజీఎం సతీష్ కోఆర్డినేటర్ రవి శ్రీ చైతన్య పాఠశాల కల్ప బ్రాంచ్ ప్రిన్సిపాల్ శ్రీమతి కిరణ్మయి ఏవో శేఖర్ డీన్ ఉమాకాంత్ ఇన్చార్జి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ ఆలయ నిర్మాణానికి విరాళం

**– 50 వేలు విరాళం అందజేసిన బిజెపి మండల అధ్యక్షుడు అనంత్ రెడ్డి**



**చేవెళ్ల ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం కిష్టాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి బిజెపి మండల అధ్యక్షుడు అత్తేలి అనంత్ రెడ్డి 50వేలు విరాళంగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అనంతరెడ్డి మాట్లాడుతూ... దేవాలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలన్నారు. ప్రతి ఒక్కరు దైవభక్తిని పెంపొందించుకోవాలని దైవ కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. అలాగే ఆలయ నిర్మాణానికి దాతలు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ధార్మిక పరిషత్ రాష్ట్ర కమిటీ సభ్యులు కేశపల్లి వెంకట్ రామ్ రెడ్డి, జయసింహారెడ్డి, దామోదర్, కిష్టాపూర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలి.



**రేగొండ ఫిబ్రవరి 15 ప్రజా జ్యోతి :** రేగొండ మండలంలోని రామన్నగూడెం తండా గ్రామం లో నవ చైతన్య యూత్ ఆధ్వర్యంలో బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని రేగొండ మండలం రామన్నగూడెం తండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ అన్నారు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు రామన్నగూడెం తండా పాఠశాల ఆవరణలో ఘనంగా జరిగాయి. ముందుగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం నవచైతన్య అధ్యక్షులు రాజేందర్ నాయక్ మాట్లాడుతూ అహింసా సిద్ధాంతాన్ని కాకుండా సేవాలాల్ మహారాజ్ బంజారా జాతి సన్మార్గంలో నడవడానికి కృషి చేశారని, వారి బోధనలు ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని కలిగిస్తాయని పేర్కొన్నారు. రవీందర్ నాయక్ మాట్లాడుతూ బంజారాలు సేవాలాల్ మహారాజ్ ను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వారి జయంతి ని అధికారికంగా నిర్వహించాలని పాఠ్యపుస్తకాలలో వారి జీవిత చరిత్ర పొందు పరచాలని అన్నారు. తదనంతరం పాఠశాల విద్యార్థులకు పండ్లు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రవీందర్, అంగన్వాడి టీచర్ సరస్వతి, పాఠశాల ఉపాధ్యాయులు సలీం, వినోద్, రాజు నాయక్, శివ, విజేందర్, లక్ష్మణ్, అఖిల్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుకతోలకాలు చేపడితే కఠిన చర్యలు

వెంకటాపురం తహశీల్దార్ లక్ష్మీ రాజయ్య




**వెంకటాపురం,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో అనుమతులు లేకుండా వాగులు,ఇసుక పాయలు,గోదావరి నుండి అక్రమంగా ఇసుక తోలకాలు చేసే ట్రాక్టర్ యజమానుల మీద చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని శనివారం వెంకటాపురం తహశీల్దారు లక్ష్మీరాజయ్య పత్రికా ముఖంగా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన తెలిపిన వివరాలు ఇలా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి అక్రమ ఇసుక తోలకాలు చేపడితే వాహనాలను సీజ్ చేసి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఇసుక ర్యాంపులలో కూడా రెవెన్యూ,పోలీస్,టీఎస్ఎండిసి సిబ్బంది తనిఖీలు చేయడం జరుగుతుందని తెలిపారు.

## స్కాలర్ షిప్ కు ఎంపికైన విద్యార్థి



**వెంకటాపురం,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి ఇంగ్లీష్ మీడియం చదువుతున్న పడాల రామ్ చరణ్ నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (ఎన్.ఎం.ఎం.ఎస్ )లో సెలెక్ట్ అయినందున పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి జీవివి సత్యనారాయణ విద్యార్థిని అభినందించారు. ఈ పథకం కింద 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు ప్రతినెల రూ. 1000 సంవత్సరానికి 12 వేల రూపాయలు అందజేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జె సుజాత,బి జయరాం,సిహెచ్ శేషు నర్సింహారావు,కె వెంకటేష్,రాజేశ్వరరావు,కె వంశీ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అన్నప్రాసన వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



**వెంకటాపురం,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి) :**ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉప్పెడు వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలోని గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండగొర్ల విజయ్ కుమార్తె అన్నప్రాసన వేడుకకు కాంగ్రెస్ నాయకులు హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పిఎసిస్ చైర్మన్ చిడెం మోహన్ రావు,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ హుస్సేన్,బి-బ్లాక్ అద్యక్షులు చిడెం సాంబశివరావు,మాజీ ఎంపీటీసీ గార్లపాటి రవి,నాయకులు శ్రీరాముల రమేష్,జల్లిగంపల కళాధర్ పార్టీ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సద్గురువు సేవాలాల్ మహారాజ్ కలలు కన్న గోరుర్ గోర్ వట్ ఒక బహుజన రాజ్యం

– అభి నాయక్ తేజావత్

**మరిపెడ,ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి) :** మహబూబాబాద్ జిల్లామరిపెడ మండల బహుజన్ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు జినక కృష్ణ మూర్తి ఆధ్వర్యం లో బహుజన నాయకుడు మహావీర్,సామాజిక తత్వవేత్త, ఆదివాసి గిరిజన లంబాడీల ఐదవ గురువు సద్గురువు సేవాలాల్ మహారాజ్ గారి 286 వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిపారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా బహుజన సమాజ్ పార్టీ మహబూబాబాద్ జిల్లా ఇంచార్జి తేజావత్ అభి నాయక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గోల్కొండ కోట మీద జెండా వేగుర వేయాలి,అలాగే ఎర్ర కోట మీద జెండా వేగుర వేయాలి ఇలా గోరూర్ గోర్ వట్ ను స్థాపించాలి అని తన ఏడవ తరానికి పిలుపు ఇచిన సద్గురువు సేవాలాల్ మహారాజ్ దీని కోసం ఒక విధాన పరము అయిన ఉద్యమం చేయాలి అని జాన్ లో! చాన్ లో!! మాన్ లో!!! అని పిలుపు ఇవ్వడం జరిగింది. జాన్ లో అనగా తెలుసుకోవడం ఇది కేవలం విద్య ద్వారా మాత్రమే సాధ్యం అనగా ఎడ్యుకేట్ అవ్వమని చెప్పిన అంబేద్కర్ గారి మాటల ప్రతి రూపం అలాగే చాన్ లో అనగా ఏది మంచి ఏది చెడు ఏది సమాజానికి అవసరం ఔతుంది అని ఆలోచన చేసి మన లో మనము సంఘర్షణకు గురి అయ్యి జాతి హితం కోసం పని చేయడం అని అర్థం ఇది అంబేద్కర్ ఆజిటేట్ కు కు పోలినది అలాగే మాన్ లో అనగా స్వీకరించడం ఇది అంబేద్కర్ చెప్పిన ఆర్గనైజ్ కు దగ్గర గా వ్యవస్థీకరించబడడం అని అర్థం చేసుకోవాలి అని అంబేద్కర్ అలాగే సద్గురువు సేవాలాల్ మహారాజ్ ఇద్దరు కలలు కన్నది



బహుజన రాజ్యం కొరకు మాత్రమే అని మనం అర్థం చేసుకోవాలి జిల్లా బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఇంచార్జి తేజావత్ అభి నాయక్ అన్నారు. సద్గురువు సేవాలాల్ మహారాజ్ మిగతా మధ్య యుగ సాధువులు సంతువుల లాగ కుల వ్యవస్థను నిరసించడం జరిగింది అని తెలియ చేసారు,కబీర్ దాస్,చొక్కా మేళా,వీర బ్రహ్మేంద్ర స్వామి,లింగ బసవేశ్వర స్వామి లాగ సామాజిక చైతన్యం చేయడం జరిగింది అని తెలియజేశారు. అలాగే మూఢ నమ్మకాలను నిరసించాలని జాతి ప్రజలకు తెలియ చేయడం జరిగింది. అలాగే ఈ రోజు ప్రజాస్వామ్యం పుణ్యాన సేవాలాల్ మహారాజ్ చేసిన గొప్ప సాంఘిక విప్లవం ద్వారా సంచార జీవనాన్ని గడిపిన గోర్ బంజారా లు తండా లు గా స్థిర నివాసం ఏర్పాటు చేయించడం జరిగింది. ఆ తండా లే ఈ రోజు మా తండా లో మా రాజ్యం పేరు మీద తండా మంచాయతీ ల రూపం లో తండా లలో రాజ్యాధికారం లంబాడీల కు వచ్చింది అని తెలియచేశారు,తండా లు తండా పంచాయతీ లు కణాంత వరకు అక్కడి దొరల కబంధ హస్తాల్లో బంది అయ్యాయి అని తెలియ చేసారు ఈ రోజు తండా లలో నాయకులు చెంచా లు గా మారకుండా ఉండడానికి ఒక అవకాశం ఏర్పడింది అని తెలియ చేసారు, సర్పంచ్ లు గా ఉండే నాయకులు ఎవరికి బానిసత్వం చేయకండి అని ఏవీ పార్టీ కనుసన్నలలో జరిగే ఎన్నికలు కావు అని తెలియ చేసారు. ఇప్పటికీ అయిన సద్గురువు సేవాలాల్ మహారాజ్ చెప్పిన గోరుర్ గోర్ వట్ కోసం పని చేయాలి అని అభి నాయక్ గారు పిలుపు నిస్తూ అది బహుజన్ సమాజ్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యం అని బ్రాహ్మణుల, బనియాల,ఠాగూర్ ల అలాగే ఆధిపత్య వర్గాల కనుసన్నలలో నడిచే పార్టీ ద్వారా సాధ్యం కాదు అని తెలియ చేసారు. ఈ కార్యక్రమం లో జిల్లా జనరల్ సెక్రటరీ ఎడ్ల శ్రీను,విశిష్ట అతిథి గా పాల్గొని సేవాలాల్ మహారాజ్ కలలు కన్న బహుజన రాజ్య స్థాపనలో ఆదివాసి గిరిజన లంబాడీల ప్రముఖ పాత్ర పోషించాలి అని పిలుపు ఇచ్చారు,అలాగే గౌరవ అతిథి గా డోర్నకల్ నియోజక వర్గ మహిళా కన్వీనర్ జినక సువార్త పాల్గొని బహుజన రాజ్యం లో మహిళలు స్వేచ గా ఉండే అవకాశం ఉంది అని బహెన్ కుమారి మాయావతి లాగ సమాజ హితం కోసం మహిళలు ముందుకు వచి తమ వంతు కృషి చేయాలి అని పిలుపు ఇవ్వడం జరిగింది,ఈ కార్య క్రమ లో మండల సెక్రెటరీ గూగులోత్ మోహన్,వెంకట్ తండా పంచాయతీ సలహాదారులు గుగులోత్ లింగ నాయక్,మల్సూర్,వీరన్న,ప్రవీణ్ గారు తదితరులు పాల్గొన్నారు.

# సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలు

ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**పర్వతగిరి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల పరిధిలోని కల్లెడ గ్రామంలో పర్వతగిరి మండల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బంజారా సోదర, సోదరమణులకు ఆచార శాలువా పూల్యగల తో ఎమ్మెల్యే ని సత్కరించారు. అనంతరం బంజారా సోదర, సోదరమణులతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారాల ఆరాధ్య దైవం, అతను హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారు. ఈ సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని బంజారా లకు బోధించారు. సంత్ సేవాలాల్ మహరాజ్ హింస పాపమని, మత్తు,



ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుసుడయ్యారు అన్నారు. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు. ఆ తరుణంలో బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లీం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మర్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారు అన్నారు. సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుంది.
ప్రతీ లంబాడీ, గిరిజన బిడ్డ కూడా సేవాలాల్ బోధనలు ఆచరిస్తూ మహోన్నతమైన స్థానాన్ని చేరాలని ఈ సందర్భంగా వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర బంజారా అధ్యక్షుడు బాబూసింగ్ చౌన్ మహరాజ్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు బొంపల్లి దేవేందర్రావు, మండలాధ్యక్షుడు జాటోతు శ్రీనివాస్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, వర్ధన్నపేట ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగొని ప్రభాకర్ గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ గొర్రె దేవేందర్, ప్రజాప్రతిని మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బంజారా సోదర, సోదరీమణులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్చికి కనీస మద్దతు ధర ఇవ్వాలి

**మరిపెడ,ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి):** మిర్చి పంటకు కనీస మద్దతు ధర 25 వేలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఎం మహబూబాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ అల్వాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ప్రజాసంఘాల కార్యాలయంలో సిపిఎం మండల కమిటీ సమావేశం కందల రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యగా అత్యధిక హాజరైన అల్వాల వీరయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు పండించిన దారుణంగా పడిపోతుందని జెండాకి 25000 ఉండే ఉండాల్సిన పరిస్థితి నుంచి 12 వేలకు తగ్గించే వ్యాపారులు గిట్టుబాటు ధరలు లేకుండా చేస్తున్నారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్యలు జరుగుతున్న నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నాయి మిర్చి బోర్డు ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేయడంతో పాటు మార్కెట్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని వారు అన్నారు తగ్గించడం రైతుల నుండి సరుకు వ్యాపారులు చేరిన తర్వాత ధరణి చేయడం ప్రతిఏం జరుగుతుంది కాంగ్రెస్ మేనిఫెస్టో మిరప పంట పెంటాకు కనీస మద్దతు ధర 15 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించారు ఒకవైపు వ్యవసాయ ఖర్చులు పెరిగాయి మరోవైపు దిక్కుబడులు బాగా తగ్గాయి. 41 రావాల్సి ఉండగా



రీమిక్కితకాల వల్ల ఎకరాకు 12 గంటలు తగ్గింది రైతులకు ఎకరాకు పెట్టుబడి 1.5 లక్షల నుంచి రెండు లక్షల వరకు పెట్టారు ప్రస్తుతం ఉన్న మార్కెట్ ప్రకారం పెట్టుబడి కూడా రాని పరిస్థితి ఉంది దీంతో రైతులు ఆందోళన చేస్తున్నారు రాష్ట్ర మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకొని కింటాకు 25000 ధర ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ మార్కెట్లో ప్రభుత్వ నియంత్రణ పెరగాలి అంతర్జాతీయ మార్కెట్ మిరప మంచి ధర ఉన్నప్పుడు వ్యాపారులకు పోటీగా మార్కెట్ ద్వారా 25000 కింటాకు కొనుగోలు చేసినటువంటి ఎలాంటి నష్టం రాదు రాష్ట్ర ప్రభుత్వం జగన్ తీసుకొని రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బాణాల రాజన్న,కందాల రమేష్,బోడపట్ల రాజశేఖర్,దంతు మమత ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడలో తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం



**మరిపెడ,ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి):** మరిపెడ ఉన్నత పాఠశాలలో ఉపా ధ్యాయ, విద్యార్థిని విద్యార్థులతల్లిదం డ్రుల సమావేశం జరిగింది. ఈ సమా వేశానికి ఇన్చార్జి ప్రధానోపా ధ్యాయలు దోమకొండ శ్రీశైలం అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం మన పాఠశాలలో మంచి ఫలితాలు వచ్చే విధంగా సహకరించాలని తల్లిదండ్రులను కోరనైనది. సమావేశంలో ఉపాధ్యాయులు మరి యు తల్లిదండ్రులు విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను గురించి చర్చించడం జరిగింది. ముఖ్యంగా వెనుకబడిన విద్యార్థులను గుర్తించామని,వారిని పాస్ అయ్యే విధంగా తమ వంతు కృషి చేయాలని, సహకరించాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులను కోరడం జరిగింది.

## జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత సీతంపేట

అత్యుత్తమ ఆట నీ కనబరిచిన సీతంపేట,మర్రిగూడెం, గంధప ల్లి

**గార్ల,ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి) :** గార్ల మండల పరిధిలోని సీతంపేట గ్రామంలో సీతంపేట ప్రీమియర్ లీగ్ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో సీతంపేట జట్టు అత్యుత్తమ ప్రదర్శనగావించి ప్రథమ స్థానం గెలుచుకుంది. శనివారం సీతంపేట గ్రామంలో సమ్మక్క సారక్క జాతరను పురస్కరించుకొని నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ లో మర్రిగూడెం సీతంపేట గ్రామాల జట్ల మద్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో సీతంపేట జట్టు అత్యుత్తమ ప్రదర్శన చేసి విజేతగా నిలవగా మర్రిగూడెం జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. తృతీయ స్థానం గంధంపల్లి కైవసం చేసుకోగా చతుర్థ స్థానం కొత్తపేట జట్టు కైవసం చేసుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ప్రథమ ద్వితీయ, తృతీయ చతుర్థ బహుమతులు




గెలుచుకున్న జట్లకు ఊరుగొండ శ్రీనివాసరావు, భూక్య భద్రు స్వామి,మాలోత్ హనుమంతు, భూక్య నరేష్ లు ముఖ్య అతిధిలు గుండా వెంకట్ రెడ్డి, మాలోత్ శివనాయక్, హతిరామ్ నాయక్, శంషాద్ బేగం వెంకట్ లాల్ చేతుల మీదుగా బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు భూక్య సర్వేష్,మాలోత్ భాస్కర్ ,తదితరులు ,గ్రామ పెద్దలు క్రీడాకారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి.




డి. ఆర్ .డి .ఓ. కౌసల్యాదేవి.

**రాయపర్తి, ఫిబ్రవరి 15 ,ప్రజాజ్యోతి. :** టీఎస్ డబ్ల్యూ. ఆర్ .ఎస్ పాఠశాలలో విద్యార్థులకు స్ఫూర్తి కార్యక్రమం పై అవగాహన. రాయపర్తి మండల కేంద్రము లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో శనివారం "స్ఫూర్తి" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వారి లక్ష్యాలను ఎలా చేదించాలి ఏ విధంగా వారు ఉన్నత చదువులు చదువుకోవాలి అనే కార్యక్రమాలపై అవగాహన కలిగించడం జరిగింది.

## భోగ్ బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన చిన్న బంజర తండావాసులు

**గార్ల, ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):** బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీశ్రీ సంత్ సేవలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని బానోత్ మోతిలాల్ ఆధ్వర్యంలో చిన్న బంజారా గ్రామపంచాయతీలోని హనుమాన్ టెంపుల్ నందు భోగ్ బండారో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న బంజారా సేవా సమితి వ్యవస్థాపకులు, ఐక్యరాజ్యసమితి సభ్యులు జోగ్రామ్ తేజావత్ సేవాలాల్ మహారాజ్ జీవిత చరిత్రను, బంజారాల చరిత్రను ఉద్దేశించి మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బానిస బతుకుల విముక్తికై పోరాడి బంజారాలను ఒక తాటిపైకి తీసుకొచ్చి,ఎదురూండి పోరాడే ధైర్యాన్ని, బంజారా జాతి తలెత్తుకుని తిరిగేలా ప్రతి బంజారాల



జీవితంలో వెలుగు నింపిన త్యాగమూర్తి మన సేవాలాల్ మహారాజ్ అని గ్రామస్తులకు తెలిపారు. సేవాలాల్ మహారాజ్ ఆశయాలమేరకు పార్టీలకు అతీతంగా గ్రామస్తులంతా ఐక్యమత్యంతో ఉండి ప్రభుత్వాలతో కొట్లాడి అభివృద్ధి పనులు చేయించుకొ నే విధంగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బానోత్ పంచిరామ్,మోతిలాల్, బాలు, తులసీదాస్, రమేష్,రామల్, లక్ష్మణ్, హరి,రమేష్, భాను,సురేష్ బిచ్చ,నరేష్,ప్రశాంత్, చారి, వీరభద్రం, సైదులు, మహేష్, కుర్ర హేమ,హిరాలాల్, మానిచంద్, చాంద్మల్, బాలాజీ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# అద్భుత రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారు



- 420 హామీలను అమలు చేసే చిత్తశుద్ధి, ఆ శక్తి వారికి లేదు
- మిగులు రాష్ట్రాన్ని కాంగ్రెస్, బిఆర్ఎస్ కలిసి అప్పులపాలు చేశాయి
- కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యార్థుల భవిష్యత్తు అయోమయంలో పడింది
- అర కొరగానే రైతు రుణమాఫీ
- గత ప్రభుత్వం శాసనమండలి ప్రాధాన్యతను తగ్గించింది
- ప్రభుత్వ తీరును ఎండ గట్టేందుకే బిజెపి అభ్యర్థులను రంగంలోకి దించాం
- బిజెపికి ఉపాధ్యాయ వర్గంతో పాటు ప్రతి ఒక్కరి అండ ఉంది
- రాబోయే కాలంలో ప్రజల పక్షాన నిలబడి పోరాడేది బిజెపినే
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర నిధులపై చర్చకు సిద్ధం
- హామీల అమలుపై సీఎం చర్చకు రావాలని సవాల్
- సామాజిక న్యాయం పై నీతులు చెప్పొద్దని హితవు



**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను అమలు చేసే చిత్తశుద్ధి లేదని, అసలు ఆ శక్తి వారికి లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. 2014లో ఏర్పడ్డ మిగులు తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు కలిసి అప్పులపాలు చేశారని, అద్భుత రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారంలో భాగంగా శనివారం నల్లగొండ జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన బిజెపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయ, పట్టా భద్రులు, నిరుద్యోగులు, ప్రజల పక్షాన మాట్లాడాల్సిన ఎమ్మెల్సీలు పాలక పార్టీలకు సలాములు కొట్టేవాళ్ళు గా మారారని విమర్శించారు. గతంలో ఎమ్మెల్సీలు అంటే హడల్ ఉండేదని, ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి ఉపాధ్యాయ సమస్యలపై పోరాటం చేస్తూ వారికి అండగా ఉండే పరిస్థితి ఉండేదని, ప్రభుత్వాన్ని చీల్చి చెండాడే వారన్నారు. దురదృష్టవశాత్తు ఇటీవల కాలంలో శాసనమండలి ప్రాధాన్యత తగ్గిందని పాలక పార్టీలకు సలాములు కొడుతూ అండగా ఉండేవాళ్ళు గెలుస్తున్నారని అందుకే ఏ పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేక పోతున్నాయని బిజెపి మాత్రమే మూడు స్థానాల్లో అభ్యర్థులను రంగంలోకి దింపామని పేర్కొన్నారు. తెలంగాణ సమాజమంతా కూడా కాంగ్రెస్ కు వ్యతిరేకంగా గొంతెత్తుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీని గద్దె దించడానికి పది సంవత్సరాలు పట్టిందని, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక సంవత్సరం కాలం లోనే తీవ్ర వ్యతిరేకత వచ్చింది అన్నారు. ఉపాధ్యాయ ఎన్నికల్లో బిజెపికి ఉపాధ్యాయ వర్గం అండగా నిలబడిందన్నారు. ఇచ్చిన హామీలు వంద రోజుల్లో పూర్తి చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడిచిన ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయో చెప్పాలని నిరుద్యోగులు నిలదీస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అంతా నిర్వీర్యం అయిపోయింది. హామీలను అమలు చేసే శక్తి లేదన్నారు. మండలానికి ఒక ఇంటర్నేషనల్ పాఠశాల ఏర్పాటు చేస్తామని, విద్యార్థులకు 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇస్తామని, విద్యారంగానికి బడ్జెట్ ను రెట్టింపు చేస్తామని ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అని నిలదీశారు. అంతేకాకుండా పాలమూరు, తెలంగాణ, మహాత్మా గాంధీ, శాలివాహన యూనివర్సిటీలను అప్ గ్రేడ్ చేస్తామని చెప్పారు. అంతే కాకుండా ఆదిలాబాద్, ఖమ్మం, మెదక్ లలో నూతన విశ్వవిద్యాలయాల ఏర్పాటు, నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పిన అది లేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లకు పిఆర్సి అమలు చేయలేదని ఆరోపించారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం షెడ్యూల్ ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు పిఆర్సి ఇస్తుందని చెప్పారు. రాష్ట్రంలో పదవి విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితులలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. విద్యార్థులకు ఫీజు బకాయలు ఇవ్వడం లేదని సుమారు 8 కోట్ల రూపాయల ఫీజు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయన్నారు. దీంతో విద్యార్థుల భవిష్యత్తు అయోమయంలో పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని, ఫుడ్ పాయిజన్ కారణంగా విద్యార్థులు ఆసుపత్రుల్లో చేరుతున్నారని అలాంటి దయనీయ పరిస్థితులలో విద్యారంగ ఉందని మండిపడ్డారు. రాష్ట్రంలో సీఎం పెద్ద పెద్ద ప్రకటనలు చేస్తున్నారని కానీ చిన్న పనులు కూడా ముందుకు సాగడం లేదని విమర్శించారు. రైతుల రుణమాఫీ అర కొరగానే ఉందని నేటికీ పూర్తిగా రుణమాఫీ కాలేదు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను కేంద్రంపై రుద్దోద్దన్నారు. అలా చేయడం వారి దివాలుకోరుతనానికి అద్దం పడుతుందని ధ్వజమెత్తారు. రాష్ట్రం ఏర్పడ్డప్పుడు మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని బిఆర్ఎస్, కాంగ్రెస్ లు కలిసి సంక్షోభంలో నెట్టి వేస్తునరని పేర్కొన్నారు. ఇరు పార్టీలు కలిసి 10 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని పూర్తిగా అధోగతి పాలు చేశారని విమర్శించారు. రాష్ట్ర%శీ% అభివృద్ధి చెందాలని కేంద్రానికి చిత్తశుద్ధి ఉంది కానుకే ఏ రాష్ట్రానికి ఇవ్వని అప్పులు ఇప్పించిందని అన్నారు. అడిగేవాడికి చెప్పేవాడు లోకువ అన్న చందంగా కాంగ్రెస్, బిఆర్ఎస్ ల తీరు ఉందని మండిపడ్డారు. రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుపై సీఎం రేవంత్ రెడ్డి చర్చకు రావాలని సవాలు విసిరారు. ఇచ్చిన హామీలను అమలు చేయలేని కాంగ్రెస్ పార్టీకి బిజెపి ప్రభుత్వాన్ని, నరేంద్ర మోడీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. రాబోయే కాలంలో ప్రజలకు అండగా నిలిచి పోరాడేది బిజెపినే అని స్పష్టం చేశారు. ఎన్నో ఏళ్ళుగా ఉపాధ్యాయుడిగా పని చేసి విద్యారంగ సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ్ రెడ్డిని గెలిపించాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

**కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే...** 1994 జూలై 25 వ తేదీన నరేంద్ర మోడీ కులం బీసీగా గుర్తించారు. అప్పుడు గుజరాత్ లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి చమల్దాస్ మెహతా ఉన్నారు. వారి ఆధ్వర్యంలోనే జరిగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడటం సబబు కాదన్నారు.

**మాకు నీతులు చెప్పొద్దు...** దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం వచ్చే దాకా మండలి కమిషన్ అమలు చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం కావాలని తొక్కి పెట్టిందని మండిపడ్డారు. బీసీ కమిషన్ కు రాజ్యాంగ బద్ధంగా హోదా కల్పించింది కూడా బిజెపి నే అన్నారు. పార్లమెంట్ లో అందరి ఫోటోలు పెట్టి రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టలేదన్నారు. బ్రతికుండగానే అందరికీ భారతరత్న ఇచ్చి బాబాసాహెబ్ అంబేద్కర్ ను విస్మరించింది కాంగ్రెస్సే అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చిన ఘనత బిజెపిదే అని, అంబేద్కర్ జన్మస్థలం, దీక్షా స్థలం, రాజ్యాంగం రాసిన ఇల్లు, లండన్ లో చదువుకున్న ఇల్లు అంతిమ సంస్కారాలు జరిగిన స్థలంను పంచ తీర్థ పేరుతో అభివృద్ధి చేసింది బిజెపినే అని గుర్తు చేశారు. అంబేద్కర్ బ్రతికుండగానే కాంగ్రెస్ నాయకులు అనేక విధాలుగా వేధింపులకు గురి చేశారని, అవమానాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రెండుసార్లు ఎన్నికల్లో పోటీ చేస్తే కాంగ్రెస్ పార్టీ పోటీ అభ్యర్థులను పెట్టి నెహ్రూనే స్వయంగా అంబేద్కర్ కు వ్యతిరేకంగా ప్రచారం చేసి ఓడించారన్నారని గుర్తు చేశారు. అలాంటివారు సామాజిక న్యాయం గురించి నీతులు చెప్పవద్దని హితవు పలికారు. ఈ మీడియా సమావేశంలో బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి పులి సర్వోత్తమ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశం వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర నాయకులు వీరారెడ్డి, నూకల వెంకట్ నారాయ ణ రెడ్డి, నకిరేకల్ నియోజకవర్గం ఇంచార్జ్ మొగిలయ్య పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు





**మల్లేపల్లి, ఫిబ్రవరి 15, (ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో శ్రీ శ్రీ సంత్ సద్గురు సేవలాల్ మహారాజ్ 286వ జయంతిని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం కొండ మల్లేపల్లి మండల అధ్యక్షులు లాలు నాయక్,ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్,ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సేవా లాల్ మహారాజ్ చిత్రపటాన్ని పూలమాల వేసి నివాళులు అర్పించారు . తద్దనంతరం అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీగా బయలుదేరి మల్లెల గుట్టపై ఉన్న బంజారా భవన్ దగ్గర భోగ్ బండారు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పిఎస్సిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జమున మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కాసార్ల వెంకటేశ్వర్లు,బక్కులు, బూడిద మల్లేష్, మండల కేంద్రంలోని ఉన్న బంజారా మాజీ సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, మాజీ వార్డ్ సభ్యులు 26 గ్రామ పంచాయతీల నుంచి వచ్చిన బంజారా నాయకులు, బావోజీలు తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మాభిక్షం గౌడ్ జయంతి వేడుకలు

**ధర్మాభిక్షం గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి**

**- కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు గునిగంటి మల్లేష్ గౌడ్**



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)** స్వతంత్ర సమరయోధులు మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మాభిక్షం గౌడ్ 103వ జయంతి ఉత్సవలను పురస్కరించుకుని భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ చిత్రపటనికి గౌడ సంఘం అధ్యక్షులు గునిగంటి మల్లేష్ గౌడ్ పువ్వులమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బొమ్మగాని ధర్మ బిక్షం గౌడ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తండా వెంకటేష్ గౌడ్ మక్తాల పోచయ్య గౌడ్ కండె యాదయ్య గౌడ్ చెరుకు అంజయ్య గౌడ్ బండి యాదగిరి గౌడ్ కొయ్యడ నరసింహ గౌడ్ సార బాలయ్య గౌడ్ చెరుకు మల్లేశం గౌడ్ తంతరపల్లి శ్రీనివాస్ గౌడ్ కట్కూరి పాండురంగం గౌడ్ వేముల సుమన్ గౌడ్ తండ కిషన్ గౌడ్ కొండ యాదయ్య తండా నరసింహ గౌడ్ తంతరపల్లి శంకర్ గౌడ్ ఆకుల రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం...



**-హిందూధర్మం గొప్పతనన్ని బంజారాలకు తెలియజేసిన మహానుభావుడు...**

**.శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ -శ్రీ సంత్ సేవాలాల్**

**-బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు**

దేవరకొండ ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి ) సంత్ సేవాలాల్ మహారాజ్ బంజారాల ఆరాధ్య దైవం అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు అన్నారు. శనివారం దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ అద్వర్యం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి సందర్బంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి వారు చేసిన సేవలను గుర్తు చేసుకొని లంబాడీ, గిరిజన బిడ్డలకు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ...హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావుడు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ అని ఆయన అన్నారు. ఈ సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని బంజారా లకు బోధించారు. సంత్ సేవాలాల్ మహరాజ్‌గారు, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుసుడయ్యారు. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు. ఆ తరుణంలో బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లీం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది. ఈ పరిస్థి తులలో బంజారా జాతిని సన్మర్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారు. సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుంది,ప్రతీ లంబాడీ, గిరిజన బిడ్డ కూడా సేవా లాల్ బోధనలు ఆచరిస్తూ మహోన్నతమైన స్థానాన్ని చేరాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. శ్రీ సంత్ సేవాలాల్ జయంతి సందర్బంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి వారు చేసిన సేవలను గుర్తు చేసుకొని లంబాడీ, గిరిజన బిడ్డలకు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు,బిఆర్ఎస్ నాయకులు రమావత్ రమేష్,నీల రవికుమార్, బోడ్డుపల్లి కృష్ణ,రమావత్ తులిసిరామ్, పొట్ట మధు,మకాం చంద్రమౌళి,పాత్లవత్ లక్ష్మణ్,బాబా ,ఆఫ్రోజ్,జమిర్ బాబా,గందురి లక్ష్మణ్,వాడిత్య గణేష్, సంతోష్,నాగేంద్ర,శివ,ఉన్నారు.

## సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా చల్లా లక్ష్మికాంత్



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన సమాజ సేవకులు చల్లా లక్ష్మి కాంత్ నియామకం అయ్యారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావ్ శనివారం నియామక పత్రం అందజేశారు. చల్లా లక్ష్మి కాంత్ సూర్యాపేట లోఎన్నో స్వచ్ఛంద సంస్థల్లో తనదైన శైలిలో సేవలు అందిస్తూ ఎన్నో అవార్డులు పొందారు. చల్లా లక్ష్మి కాంత్ కు జిల్లా ఆర్య వైశ్య మహా సభ కోశాది కారి గా నియామకం ఐనా సందర్భముగా పలువురు మిత్రులు,శ్రేయోభి లాషులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా లక్ష్మి కాంత్ మాట్లాడుతూ నా వంతు గా ఆర్యవైశ్య మహా సభ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు.

## నవోదయ పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవం



**.విద్యార్థులే ఉపాధ్యాయులైనవేళ**

**చింతపల్లి ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి)** చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్ రోడ్డు సమీపంలో ఉన్న నవోదయ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో స్వయం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాటలు భోధించారు. వివిధ అధికారుల వేశాధారణతో చిన్నారులు అలరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గా నదీయా జహరిన్,డిఈఓ గా జి నవ్య, డిప్యుటీ డీఓ గా సుశాంత్,ఎంఈఓ గా అనిరుద్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా కొమరవేణి,ఎమ్మెల్యే గా షాహిస్త ఆసిన్,జడ్పీటీసీ గా వర్షిత,లు బాధ్యతలు నిర్వహించి మంచి ప్రతిభని కనబర్చారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థిని,విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ఆనంతుల జంగయ్య గౌడ్ బహుమతులు అందచేశారు. అనంతరం అయన మాట్లాడుతు విద్యార్థులు చదువుతో పాటు క్రిడారంగాల్లో రానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు వంశీకృష్ణ,సంధ్యారాణి,నజీయా,కావ్య,మాలతీ, అమ్రిన్, మమత,శివమణి, శివాని,జూమిరి,పాండు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ



**భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** ఈనెల ఫిబ్రవరి 20న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను వెంటనే అమలు చెయ్యాలని కోరుతూ సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా భూధాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో నాయకులు పగడాల శివ ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం అంటూ 420 వాగ్దానాలు చేసి 14 నెలలు గడుస్తున్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు కావడంలేదని వారన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా ఐక్యమై ఫిబ్రవరి 20న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ నాయకులు పోతగల నరసింహ పగిడిమర్రి ప్రవీణ్ రంజిత్ రవికుమార్ లాలు వినయ్‌రాజేష్ ప్రసాద్ హరి వర్ధన్ ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీని వీడిన నేతలంతా తిరిగి వచ్చేయండి

**బిఆర్ఎస్ పార్టీతోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం**

**కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజల్లో నిరుత్సాహం**

**కాంగ్రెస్ పార్టీని వీడి తిరిగి సొంతగూటికి చేరుకున్న మాజీ కౌన్సిలర్ అలవాల అపర్ణ వెంకట్**

**కలసికట్టుగా పనిచేసి బిఆర్ఎస్ పార్టీని బలోపేతం చేద్దాం**

**సమిష్టిగా పని చేసి పార్టీని బలోపేతం చేద్దాం**

**కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ టౌన్, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** బిఆర్ఎస్ పార్టీని వీడిన నేతలంతా తిరిగి సొంతగూటికి రావాలని సమిష్టిగా పార్టీ బలోపేతానికి కృషి చేద్దామని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శనివారం దుర్గాపురం లోని వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డు కౌన్సిలర్ అలవాల అపర్ణ వెంకట్ కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిచిన ఓడిన నిత్యం అందుబాటులో ఉండే నాయకుడి ని పోగొట్టుకున్నందుకు ప్రజలందరూ బాధపడుతున్నారని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మళ్ళీ ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అంటూ ఆత్రుతతో ఎదురు చూడడంతో పాటు పార్టీని వీడిన నాయకులంతా తిరిగి సొంతగూటికి చేరుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా సర్వేల పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఎలా మభ్యపెడుతుందో ప్రజలందరూ గమనిస్తున్నారని అన్నారు. పార్టీని వీడిన నాయకులంతా తిరిగి వచ్చేయాలని అందరం కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు షేక్ నయీమ్, మామిడి రామారావు కందుల చంద్రశేఖర్, కార్ల సుందర్ బాబు, ఇమ్రాన్ ఖాన్, సంగిశెట్టి గోపాల్, రామకృష్ణ దొంగరి శ్రీను, అభిదర్ నాయుడు, కృష్ణ, వెంకటనారాయణ, హుస్సేన్, ఎలుగురి హరి, తిరపయ్య, మణికంఠ, భూమా నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## సేవాలాల్ 286వ జన్మదిన సందర్భంగా ఘన సన్మానం. ఎమ్మార్పీఎస్ యువజన అధ్యక్షుడు బంగారు రవి.





**ప్రజా జ్యోతి ఆర్ని , ఫిబ్రవరి 15 బీర్కూర్ :** బీర్కూర్ మండలం కేంద్రంలోని సంబాపూర్ గ్రామలో గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ 286వ మహారాజ జయంతి సందర్భంగా, యువజన ఎమ్మార్పీఎస్ నాయకుడు బంగారు రవి మాట్లాడుతు సమాజంలో బంజారా సమాజ్ దేవుడు సంత్ సేవాలాల్ మహారాజ్ రాజస్థానీ నుండి వచ్చిన బంజారాలకు ప్రభుత్వం నుండి అందాల్సిన ఫలాలు అందాలని గుట్టలకు చెట్లకు పరిమితం కాకుండా గ్రామాలలో నివసించాలని ఆయన వారిని చైతన్యపరిచి వారి పక్షాన పోరాడిన మహా జ్ఞాని తెలిపారు . ఈ కార్యక్రమము లో మహారాజ్ బిఖ్యనాయక్, మరియు పరశు రాంకు సన్మానం చెయ్యడం సన్మానం చేశారు . ఆయన వెంట దాము నాయక్,దారవరాత్ రవి,కరుబార్, పరుశి రామ్, రాంచందర్, దాములనాయక్, శాంతాబాయి,జిజిబాయి,శంకర్,సార్, కమలాబాయి ముగ్తాబాయి, పార్వతి, గారు, , తధితులు పాల్గొన్నారు.

## సేవాలాల్ అడుగుజాడలో నడవాలి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 15. :**సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శ ప్రాయుడని, ఆయన అడుగుజాడల్లో నడవాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా కామారెడ్డి రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి తహసీల్దార్ జనార్ధన్, ఆర్డీఓ కార్యాలయం డివిజనల్ పరిపాలన అధికారి నర్సింలు, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చిరంజీవులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి(మాచారెడ్డి) ఫిబ్రవరి 15.:** సంత్ శ్రీ సేవాలాల్ మహా రాజ్ మా బంజారా సమాజానికి చెందిన గొప్ప ఆధ్యాత్మిక గురువు మరియు సంఘ సంస్కర్త. ఆయన 1739 ఫిబ్రవరి 15న అనంతపురం జిల్లాలోని గుత్తి మండలంలో జన్మించారు. ఆయనను బంజారా సమాజం దేవుడిగా కొలుస్తాము జయంతిని ప్రతి సంవత్సరం గజ్యనాయక్ తండా,చంద్రునాయక్ తండా, చెరువు కొమ్ము తండాలలో శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు నాయకులు యువకులు అందరము కలిసి సేవాలాల్ మహారాజ్ బోగ్ బండార్ నిర్వహించి డీజే చప్పుళ్లతో బైక్ ర్యాలీతో ఘనంగా జరుపుకున్నారు.సేవాలాల్ మహారాజ్ బంజారా ప్రజల కోసం అనేక ఉద్యమాలు చేశారు ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం వంటివి చేసిన మహనీయుడు మా సేవాలాల్ మహారాజ్ బంజారా జాతిని సన్మార్గంలో నడిపించి, వారిలో చైతన్యాన్ని నింపారు.సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటికీ బంజారా సమాజంలో మంచి మార్పులు వచ్చాయని తాండవాసులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మూడు తండాల పెద్ద నాయకులు యువకులు అందరూ పాల్గొన్నారు.

## తుర్క కాశ కామారెడ్డి జిల్లా కమిటీ ఎన్నిక



**రామారెడ్డి ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ రాష్ట్ర తుర్కకాశ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే బడే సాబ్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా తుర్క కాశా కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మహ్మద్ మోతి సాహెబ్ ,ఉపాధ్యక్షులుగా షేక్ యాదుల్ ప్రధాన కార్యదర్శి గా సయ్యద్ సర్దార్, కోశాధికారిగా సయ్యద్ అబ్దుల్,గౌరవ సలహాదారులుగా షేక్ వలి,సయ్యద్ మధార్ ను నియమించడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన మహమ్మద్ మోతి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీ అధ్యక్షులు ఎస్కే బడే సాబ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అదేవిధంగా తుర్కకాశ కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు.కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ షాధుల్ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ షరీఫ్,రాష్ట్ర గౌరవ సలహాదారులు హై కోర్టు న్యాయవాది సయ్యద్ యమీన్ పాషా, నల్లగొండ జిల్లా అధ్యక్షులు షేక్ అబ్దుల్ రహీం, షేక్ జాని మియ షేక్ లతీఫ్,సయ్యద్,సిలార్,పలువురు తుర్క కాశా కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు











**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి: నిజామాబాద్, ఫిబ్రవరి 15 :** గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జయంతి ఉత్సవాలలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పాల్గొన్నారు. వినాయకనగర్ లో గల సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి కలెక్టర్ స్థానిక ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల బాధ్యులు, జిల్లా అధికారులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భోగ్ బండార్ లో పాల్గొని నైవేద్యం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి నాగురావు, వివిధ శాఖల అధికారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 'ఆపద మిత్ర' మొదటి బ్యాచ్ వాలంటీర్లకు ముగిసిన శిక్షణ







**ప్రజాజ్యోతి నిజామాబాద్ ప్రతినిధి:** నిజామాబాద్, ఫిబ్రవరి 15 : అనుకోని రీతిలో విపత్తులు సంభవించిన సమయాల్లో తక్షణ సహాయక చర్యలు చేపట్టేందుకు వీలుగా ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ అందిస్తుండగా, వంద మందితో కూడిన మొదటి బ్యాచ్ విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకుంది. ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు వాటిని ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై ఎంపిక చేసిన సుమారు 300 మంది కమ్యూనిటీ వాలంటీర్లకు మూడు విడతలుగా 'ఆపద మిత్ర' శిక్షణ అందిస్తున్నారు. మొదటి బ్యాచ్ శిక్షణ పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా కేంద్రంలోని న్యాక్ భవనంలో ఏర్పాటు చేసిన ముగింపు కార్యక్రమానికి అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా విచ్చేసి వాలంటీర్లను అభినందించారు. ప్రకృతిపరంగా, మానవ తప్పిదాల వల్ల విపత్తులు సంభవించిన సందర్భాల్లో స్థానికంగా ఉండే సామాజిక కార్యకర్తలు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలనే ముఖ్య ఉద్దేశ్యంతో ఆపద మిత్ర పేరిట శిక్షణ అందించడం జరిగిందని అన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలలో విధులు నిర్వర్తించే ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్, బృందాలు ప్రతీ చోట అందుబాటులో ఉండే అవకాశాలు లేనందున కమ్యూనిటీ వాలంటీర్లకు శిక్షణ అందించడం జరుగుతోందన్నారు.

విపత్తులు సంభవించిన సమయాల్లో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, ఆస్తి, ప్రాణ నష్టాన్ని ఎలా నివారించాలి తదితర అంశాలపై ఎన్డీఆర్ఎఫ్ సిబ్బందితో పాటు అగ్నిమాపక తదితర శాఖల ఆధ్వర్యంలో ప్రయోగాత్మకంగా శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వాలంటీర్లు నేర్చుకున్న అంశాలను గుర్తుంచుకుని, విపత్తులు వాటిల్లిన సమయాల్లో సుశిక్షితులైన సైనికుల తరహాలో సమర్ధవంతంగా సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు తమ అనుభవాలను, నేర్చుకున్న అంశాల గురించి పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు





**నాగిరెడ్డిపేట్,ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండలంలోని గిరిజన తండాలలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని శనివారం భక్తి శ్రద్దలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు .ఈ సందర్బంగా సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి బంజారా సంప్రదాయం ప్రకారం భోగ్ భండార్ సమర్పించి జగదాంబ మాత ,సేవలాల్ మహారాజ్, రామారావు మహారాజ్ కు ప్రత్యేక పూజలు చేసారు. బంజారా తండాలోని తండా ప్రజలు తండా నుంచి మండల కేంద్రం వరకు బంజారా పాటలతో మహిళలు నృత్యాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ జాతి కోసం జీవితాన్నే త్యాగం చేసిన మహామనిషి సేవాలాల్ అని కొనియాడారు. అలాంటి వ్యక్తి జయంతిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. వచ్చే సంవత్సరం నుంచి సేవాలాల్ జయంతికి ప్రభుత్వం పూర్తి సెలవు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాలలో సేవాలాల్ ఆలోచనా విధానాలను పాటించడం ద్వారా మూఢనమ్మకాలను నివారించవచ్చని అభిప్రాయపడ్డారు.గిరిజన సంస్కృతిని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మాట్లాడుతూ బంజారాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.శ్రీ సేవాలాల్ మహారాజ్ మరియు డాక్టర్ తపస్వి రామారావు మహారాజ్ చూపిన అడుగు జాడలో నడవాలి కొనియాడారు.ఈ కార్యక్రమంలో బంజారా తండా మాజీ సర్పంచ్ అరుణ-లింబ్య నాయక్, గిరిజన యువకులు నరేశ్,బన్సీ ఆయా తండాల గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## .షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం విజయవంతం.

**-428 యూనిట్ల రక్త సేకరణ.**

**-రక్తదాతలకు హెల్మెట్ల అందజేసిన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్.**



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 15. :** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని క్లాసిక్ గోల్డెన్ ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ జన్మదినం సందర్భంగా తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన శిబిరాన్ని ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మొహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ తల సేమియా చిన్నారుల కోసం 428 మంది రక్తదాతలు ముందుకు వచ్చే రక్త దానం చేయడం కామారెడ్డి జిల్లా చరిత్రలో మొదటిసారిగా నిలిచిందని తలసేమియా వ్యాధితో బాధపడే చిన్నారులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల మంది ఉన్నారని,ఒక రక్తదాత ఇచ్చే రక్తంతో ఒక చిన్నారి ప్రాణాలను 20 రోజులపాటు కాపాడవచ్చునని రక్తదాతలు అందరికీ హెల్మెట్లను, ప్రశంస పత్రాలను అందజేసి అభినందించడం జరిగింది.

2023వ సంవత్సరంలో 186 యూనిట్లు 2024 లో 336 యూనిట్ల 2025లో 428 యూనిట్ల రక్తాన్ని ఇవ్వడం తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శ నియమని అన్నారు.ఈ కార్యక్రమంలో రక్తదాన శిబిర సమన్వయకర్త డాక్టర్ బాలు,గంప ప్రసాద్,జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాసరావు,పట్టణ అధ్యక్షులు పండ్ల రాజు,కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్,టౌన్ యూత్ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్,డాక్టర్ వేదప్రకాష్, వెంకటరమణ,ఎర్రం చంద్రశేఖర్, కుంభాల లక్ష్మణ్ యాదవ్ కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ప్రమాద శాతం నివాస గుడిసె దగ్ధం మూడు లక్షలు ఆస్తి నష్టం



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 15.:** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో రెండు నివాస గుడిసెలు ప్రమాద శాతం దగ్ధం అయిందని స్థానికులు తెలిపారు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం సంగయ్యడ రాజశేఖర్ మరియు సంగయ్యడ భాస్కర్ వీరిద్దరి నివాస గుడిసెలు దగ్గనమైనయని సుమారు మూడు లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని వారు అంటున్నారు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారా అనుమానం వ్యక్తం చేస్తున్నారు. లేదా అనేది మరి ఏదైనా ప్రమాదవశాతం జరిగిందా అనేది తెలియాల్సి ఉంది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ స్పందించి వారికి నివాస గృహాలు కల్పించాలని వారికి నష్టపరిహారం అందించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు నివాస గుడిసెలు పూర్తిగా కాలిపోవడం జరిగింది వంటసామాగ్రి బట్టలు వివిధ వస్తువులు పూర్తిగా కాలి బూడిదయింది.

## వీఆర్కే కళాశాలలో సంత్ సేవాలాల్ జయంతి



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి ఫిబ్రవరి 15. :** వీ ఆర్కే జూనియర్ కాలేజీ కామారెడ్డి లో శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి నిర్వహించారు. (15 ఫిబ్రవరి 1739 – 4 డిసెంబర్ 1806) బంజారాల ఆరాధ్య దైవం అతను ధర్మంగా జీవంచడంలోని గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్సంఘ సంస్కర్త , సేవాలాల్ మహరాజ్ ప్రజల మేలు కోసం అనేక ఉద్యమాలు చేశారు. ధర్మ ప్రచారం,ఆర్థిక సంస్కరణలు, క్షేత్రధర్మాన్ని రక్షించడం లాంటి అనేక కార్యక్రమాలు చేసారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్కే గ్రూప్ సీఈవో డా. జైపాల్ రెడ్డి, ప్రిన్సిపల్ శంకర్, నవీన్, దత్తాత్రి, శివాజీ రావు, ధనంజయ్, సంగమేశ్వర్, సుభాష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కౌడిపల్లి CHCలో సేవలు భేష్





### ఉత్తమ సేవలు అందిస్తున్న సిబ్బంది
### సమయ పాలన, ఉత్తమ సేవలలో గతం కంటే మెరుగు
### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి 15:** కౌడిపల్లి మండల కేంద్రంలోని CHC ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు,రోగుల గదులు ,మందుల నిల్వ ఉండే గదులను పరిశీలించారు. రోగులతో సేవల గురించి ఆరా తీశారు. సేవలుబాగున్నాయా , ఏం సమస్యలు ఉన్నాయి అని అడిగారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ డాక్టర్లు, సిబ్బంది బాగా పనిచేస్తున్నారని గతంలో ఒకసారి తణికి చేసినపుడు సేవలు సరిగా ఉండేవి కావని గుర్తు చేశారు. నిరంతర సీసీ కెమెరాల పర్యవేక్షణలో జిల్లా వైద్య అధికారి, కలెక్టర్ పర్యవేక్షిస్తూన్నమన్నారు. సిబ్బంది హాజరు బాగుందన్నారు. స్వంత నూతన భవనానిన్ని మార్చి చివరి వరకు పూర్తి చేయాలనీ కాంట్రాక్టర్ ను ఆదేశించారు నూతన భవనం త్వరలో ప్రారంభించుకుందమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉష్ణం.. శీతలం పగలు భగ భగ... రాత్రి గజ గజ

### నాలుగు రోజులుగా వాతావరణంలో మార్పులు
### రాత్రిళ్లు 17 డిగ్రీల చలి.. వగలు 31 డిగ్రీల ఉష్ణోగ్రతలు
### శివరాత్రికి ముందే భానుడి ప్రతాపం
### వాతావరణ మార్పులతో వ్యాధులు ప్రబలే అవకాశం

**జహీరాబాద్, ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )**ఝరాసంగం ఓ వైపు పగటి ఉష్ణోగ్రతలు క్రమం గా పెరుగుతుండగా మరోవైపు రాత్రి వేళల్లో చలిగా లులు వీస్తున్నాయి. గత నాలుగు రోజులుగా వాతా వరణంలో అనూహ్య అసమానత లు కనిపిస్తున్నాయి. ఈ విధంగా భిన్న మైన వాతావరణ మార్పులతో ప్రజానీకం ఇబ్బందులు పడుతోంది. ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు రావడంతో వ్యాధులు సంక్రమించే అవకాశాలున్నా యని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

దంచి కొడుతున్న ఎండలు

సాధారణంగా మహాశివరాత్రి దాటితేనే వేసవి కాలం ప్రారంభమవుతుంది. కానీ, ప్రస్తుతం అందుకు భిన్నంగా ముందే ఎండలు దంచికొడుతున్నాయి. అదేక్రమం లో రాత్రి సమయంలో ఉష్ణోగ్రతలు పడిపోయి చలి తీవ్రత పెరుగుతోంది. నాలుగు రోజులుగా రాత్రిళ్లు 15 నుంచి 17 డిగ్రీల సెల్సియస్, పగటి



సమయంలో 30 డిగ్రీల సెల్సీ యస్ కు పైగా ఉష్ణోగ్రలు నమోదవుతున్నాయి. ఉదయం 9 గంటల నుంచి ఎండలు దంచి కొడుతు న్నాయి.ఎండలు పెరగడంతో వ్యవసాయ పనులతో పాటు ఇతర పనులకు బయటికి వెళ్లేవారు జాగ్రత్తలు వహి స్తున్నారు. పరిస్థితులు ఇప్పుడే ఈ విధం గా ఉంటే ఏప్రిల్, మే నెలలో ఏ విధంగా ఉంటుం దోనని ఊహించుకుంటేనే భయమేస్తుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి ఉదయం 7 గంటల వరకు చలిగాలులు వీస్తున్నాయి. దీంతో రాత్రివేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోయి చలి తీవ్రత పెరుగుతోంది. భిన్న వాతా వరణ పరిస్థితులతో ప్రజలు ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. అనారోగ్యం బారిన పడుతున్న ప్రజలు వాతావరణంలో వచ్చిన భిన్న మార్పులతో వ్యాధులు వచ్చే అవకాశాలు ఉంటాయని వైద్యాధి కారులు హెచ్చరిస్తున్నారు. ఒక్కసారిగా మార్పులు రావడంతో పరిస్థితులకు ప్రతీ ఒక్కరూ అలవాటయ్యే వరకు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. సాధారణంగా చలి. వేడి తీవ్రతతో జలుబు, తల నొప్పి, జ్వరం, అలసట తదితర వ్యాధులు వస్తుం టాయని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే భిన్న వాతావరణ పరిస్థితులతో ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు.

## ఆదర్శప్రాయుడు సేవాలాల్ మహారాజ్

### కౌడిపల్లి లోఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు
### హాజరైన ఎమ్మెల్యే సునీత రెడ్డి
### కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి

**కౌడిపల్లి ప్రజా జ్యోతి ఫిబ్రవరి15 :** గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శ ప్రాయుడని సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు శనివారం కౌడిపల్లి మండల కేంద్రంలో గిరిజన సోదరులు అత్యంత వైభవంగా నిర్వహించారు. జయంతి వేడుకలను పురస్కరించుకొని సేవాలాల్ చిత్రపటం తో ధర్మసాగర్ గేటు సేవాలాల్ జగదాంబ ఆలయం నుండి భారీగా ర్యాలీ నిర్వహించారు. కౌడిపల్లి మినీ గురుకులం పాఠశాల విద్యార్థినిలు గిరిజన సంప్రదాయ దుస్తులు ధరించి డీజే పాటలకు నృత్యాలు చేశారు . చిన్నారుల నృత్యాలు పలువురుని ఆకట్టుకున్నాయి. అనంతరం కౌడిపల్లి గ్రామ శివారులో ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే సునీత రెడ్డి , కాంగ్రెస్ పార్టీ తాలూకా ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ... ఆదర్శప్రాయుడు సేవాలాల్ మహారాజు అని ఆయనను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలన్నారు. బి ఆర్ ఎస్ హయాంలో గిరిజనులకు పెద్దపీటవేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజు నాయక్,మాజీ జెడ్పిటిసి సభ్యురాలు కవిత అమర్ సింగ్ ,మాజీ ఎంపీటీసీ సునీత కిషన్ నాయక్, బంజారా బేరి జిల్లా అధ్యక్షుడు దన్ సింగ్ నాయక్, ఏడి




దశరథ్ నాయక్ , మహేందర్ నాయక్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు మూడ్ దన్ సింగ్ నాయక్, యూత్ ఆర్గనైజర్ అమర్ సింగ్, నాయకులు అమర్ సింగ్ ,కోర్ర శ్రీను నాయక్, దూద్యా నాయక్, లక్ష్మణ్ నాయక్, మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు సార రామ గౌడ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ,నాయ కులు దుర్గా రెడ్డి ,ఎల్లం ,ప్రవీణ్ రెడ్డి ,ప్రవీణ్ కుమార్ ,నవీన్ కుమార్ సందీప్ కుమార్ ,వివిధ గ్రామాల గిరిజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా




**కోహెడ, ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** మండలంలో లంబాడీ గిరిజనులు సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అడ్వకేట్ బానోతు లింగము నాయక్ ఆధ్వర్యంలో, మండల పరిసర తండాల గిరిజన కుటుంబాలు ర్యాలీగా చేరుకుని, మండల కేంద్రంలోని లక్ష్మి గార్డెన్‌లో వేడుకలు నిర్వహించారు. బంజారాల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ సమాజ సేవకు చూపిన మార్గం ఆదర్శనీయమని నాయకులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బానోతు స్వామి, బిక్య నాయక్, దేవేందర్, సక్రు నాయక్, బద్రు నాయక్, జగ్మల్ నాయక్, మోహన్, సురేష్, సాంబయ్య, తిరుపతి, శ్రీకాంత్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్

**జగదేవపూర్: ఫిబ్రవరి15(ప్రజాజ్యోతి) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యకర్తలు ప్రతి గ్రామాల్లో పోటీ చేయడానికి సన్నద్ధం కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపునిచ్చారు.శనివారం జగదేవపూర్ మండలం తీగుల్ గ్రామంలోని ఆరుట్ల భవన్ లో జరిగిన తీగుల్ గ్రామ శాఖ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, ఈ వంద సంవత్సరాల కాలంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూనే పోరాటాలు నిర్వహిస్తూ ఎన్నో విజయాలను, ఎన్నో ఫలితాలను దేశ ప్రజలకు అందించిందని, పేద ప్రజలకు విద్య,వైద్యం ఉచితంగా అందాలని కూడు,గూడు కోసం అనేక పోరాటాల నిర్వహించిందని ఆయన అన్నారు..దేశంలో ప్రస్తుతం పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశ ప్రజల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయపడుతుందని,ప్రజల ఆర్థిక స్థితిగతులు చిన్నభిన్నమవుతున్నాయని, పేదరికం పెరిగిపోతుందని, బిజెపి పాలనలో బడా కార్పొరేట్ శక్తులకు




ఉన్న ప్రాధాన్యత,సామాన్య ప్రజలకు రైతులకు అందడం లేదని ఇలాంటి పరిస్థితులలో బిజెపి పరిపాలనపై పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి పోరాటాల నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని గ్రామాలలో పోటీ చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు..సిపిఐ రాష్ట్ర నాయకులు బట్టు దయానంద రెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో ఏ పార్టీకి లేని చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఉన్నదని నాడు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలు కొని నేటి ప్రత్యేక తెలంగాణ కోసం నిరంతరం సిపిఐ పోరాటం చేసిందని, నాటి నుంచి నేటి వరకు పాలకులు అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, సీపీఐ వంద సంవత్సరాల ఆవిర్భావ వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించాలని ఆయన అన్నారు..ఈ కార్యక్రమంలో జగదేవ్ పూర్ మండల కార్యదర్శి నరసింహ రెడ్డి,నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ,స్వర్గం రాజేశం,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బేల్దే బిక్షపతి,నాయకులు పోషన్న, సైదులు, తదితరులు పాల్గొన్నారు

## ప్రారంభమైే బంజారా సంతు గురు సేవలాల్ శోభాయాత్ర



**జహీరాబాద్, ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )**ఝరాసంగంలో సంతు గురు సేవలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని శనివారం జహీరాబాద్ పట్టణంలో భవాని మందిరం నుండి సేవలాల్ మహారాజ్ ఉత్సవ శోభాయాత్ర కమిటీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జాతీయ రహదారి గుండా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. బంజార వేషధారణలతో మహిళల నృత్యాలు, నాయకులు, యువత, చిన్నారులు డీజే పాటలతో, డప్పు దరువులతో నృత్యం చేస్తూ శోభాయాత్ర కొనసాగడం జరిగింది.స్వామివారికి, మాతా జగదాంబ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వివిధ ఝరాసంగం మండల ఆయా గ్రామాల నుంచి బంజారాలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

## ఆశాజనకంగా ధనియాల సాగు




**జహీరాబాద్, ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )** ఝరాసంగం గ్రామంలో రైతు మొహమ్మద్ శోకత్ అలీ రబీ సీజన్‌లో పప్పుశనగకు ప్రత్యామ్నాయంగా వేసిన ధనియాల సాగు ఆశాజనకంగా ఉండటం తో రైతుకు మోదం కలిగిస్తోంది. ఎకరాకు రూ.10 వేల ఖర్చుతో పంటలు పెట్టిన రైతులకు రూ.20 వేల చొప్పున దిగుబడి లభించే పరిస్థితులు ఏర్పడ్డాయి. దిగుబడి సంగతి అటుంచితే గత నెలలో కొత్తిమీర ధర ఆకాశాన్నంటడంతో కొందరు రైతులు ధనియాలు పండే వరకూ ముందుగా విత్తనం వేసిన కమతాల్లో నవంబరులో పూత రావటంతో కొత్తిమీర గా అమ్ము కోలేనివారు. ఈ నెలలో దిగుబడి తీయనున్నారు. పంటలు ఆశాజనకంగా ఉండటంతో కల్లాల సమయంలో మంచి ధర లభించి, కష్టం తీరాలని రైతులు ఎదురచూస్తున్నారు. విత్తనం వేసిన పొలాల్లో పైర్లు మొక్కలు పెరిగిపోయి పూతదశకు చేరు కోవడంతో. పంటలు ఆభాజనకంగా ఉండటంతో కోతల సమయంలో క్వింటాలుకు ఎక్కువ ధర లభిస్తే ఆదాయం లభిస్తుందని రైతు చెప్పారు.

## పశు వైద్య శిబిరాల తోనే పశు సంపద అభివృద్ధి - పశు వైద్యులు




**జహీరాబాద్, ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )** సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని సిద్దాపూర్ గ్రామంలో పశుగణాభివృద్ధి సంస్థ , పశుసంవర్ధక శాఖ, డిడి.స్.కృషి విజ్ఞాన కేంద్రం, స్.యం .ఎఫ్.జి.బ్యాంక్ వారి ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఝరాసంగం పశు వైద్య అధికారి డాక్టర్.హర్ష వర్ధన్ రెడ్డి మాట్లాడుతు పశువులు రోగాల బారిన పడకుండా ముందు జాగ్రత్తగా టీకాలు చేసుకోవాలి, గోపాలమిత్ర సేవలు వినియోగించుకోవాలి అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం పశు సంవర్తక శాస్త్రవేత్త డాక్టర్ కైలాష్ మాట్లాడుతూ పాల ఉత్పత్తి పెంచుకోవాలని మీ పాడి పశువులు అభివృద్ధి చెందాలి అందుకోసం పోష కాలు గల మేత దానా, మినరల్ మిక్చర్ పశువులకు అందించాలి అని అన్నారు. ఈ శిబిరంలో గర్భకోశ చికిత్సలు సాధారణ చికిత్సలు కృత్తిమ గర్భధారణ, దూడలకు నట్టాల నివారణ, ఫ్ం.ఎఫ్. యం.డి, సన్న జీవలకు షిప్ పాక్స్ వ్యాక్సిన్ చేసారు. పాడి రైతులకు మినరల్ మిక్సర్ పంపిణీ చేసినారు ఈ కార్యక్రమంలో సిబ్బంది గోపాలమిత్ర సూపర్వైజర్ అర్జునయ్య మరియు ఓఎస్ కృష్ణ, బాగప్ప శివ కుమార్, గోపాలమిత్ర లు ఆశోక్ రమేష్, శ్రీకాంత్ మరియు పాడి రైతులు, మాజీ సర్పంచ్ లు సంగారెడ్డి, విశ్వనాథ్ స్.యం.ఎఫ్ జి బ్యాంక్ సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి వెల్నెస్ హాస్పటల్ వారి సమక్షం లో ఉచిత మెగా హెల్త్ క్యాంప్



**జహీరాబాద్, ఫిబ్రవరి 15( ప్రజా జ్యోతి న్యూస్ )** ఆదివారం రోజున ఉదయం 8 గంటలకు కొల్లూరు గ్రామంలో జనని ఫౌండేషన్ మరియు గ్రామ పెద్దల అద్వార్యంలో "సంగారెడ్డి వెల్నెస్ హాస్పటల్"వారి సమక్షంలో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరుగు తుంది. కావున గ్రామ ప్రజలందరూ మరియు, చుట్టు ప్రక్కల గ్రామాల ప్రజలు కూడా ఈ క్యాంపులో పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు ఈసీజీ, షుగర్, బిపి, తదితర వైద్య పరీక్షలు చేసుకోవాలని కోరుతున్నాను. వెల్నెస్ హాస్పిటల్ డాక్టర్స్ కు చూపించు కొని డాక్టర్స్ సలహాలు సూచనలు పాటించి మీ ఆరోగ్యాన్ని కాపాడు కోవాలని కోరుతున్నాను ఉచితంగా మందులు మెడీసీన్స్ కుడా ఇవ్వడం జరుగుతోంది.

# చిట్కుల్ ఘనంగా సంతు సేవాలాల్ జయంతి వేడుకలు

**-బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్**

**-నీలం మధు ముదిరాజ్..**






**పటాన్ చెరు/ప్రజాజ్యోతి:** బంజారాల సంఘ సంస్కర్తగా, ఆధ్యాత్మిక గురువుగా, ప్రకృతి ప్రేమికుడిగా బంజారాల సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించిన బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు. శనివారం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి చిట్కుల్ లోని ఆయన నివాసంలో పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ అడవి బిడ్డల ప్రత్యేకమైన ప్రకృతి ఆరాధన, ఆధ్యాత్మిక దృక్పథం, సామాజిక సాంస్కృతిక జీవన విధానాన్ని కాపాడడం కోసం సంత్ సేవాలాల్ చేసిన కృషి గొప్పదన్నారు. తన ప్రజలను బయటి సమాజం నుంచి అనుక్షణం రక్షించుకునే దిశగా సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితాంతం పోరాటం సాగించారన్నారు. ఆ దిశగా వారు కల్పించిన చైతన్యం, వారు చేపట్టిన కార్యాచరణ దేశవ్యాప్తంగా వున్న లంబాడా,బంజారాలకు రక్షణ కవచంగా నిలిచిందన్నారు. బంజారాలకు స్ఫూర్తి ప్రదాతగా నాటి కాలంలో వారు చేసిన కృషి విశ్వవ్యాప్తంగా వున్న బంజారాలకు వారిని ఆధ్యాత్మిక గురువుగా, తమ ఆరాధ్య దైవంలా కొలిచేలా చేసిందని కొనియాడారు. బంజారాల హక్కులు, నిజామ్, మైసూరు పాలకుల దాష్టీకాలకు వ్యతిరేకంగా.. 18వ శతాబ్దంలో సాగిన పోరాటంలో సంత్ సేవాలాల్ కీలక భూమిక పోషించారని తెలిపారు. ఆంగ్లేయులు, ముస్లిం పాలకుల ప్రభావాలకు లోను కాకుండా, ఇతర సంప్రదాయాల్లోకి బంజారాలు మారకుండా సేవాలాల్ ఎంతగానో కృషి చేశారన్నారు. తద్వారా బంజారాలకు ఆయన ఆరాధ్య దైవమయ్యాడు. అలాంటి మహనీయుడిని నేటి యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎన్ యం ర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు

# బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గదర్శి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్

**బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింస సిద్ధాంతానికి పునాదులు వేసిన ఆదర్శమూర్తి శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్**

**– టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :**శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి సందర్భంగా రాఘవేంద్ర నగర్ లో సేవాలాల్ జయంతి ఉత్సవంలో శంకర్ నాయక్ ఆహ్వానం మేరకు టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, జయంతి వేడుకలలో పాల్గొని సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ప్రతి బంజారాలు జగదాంబ మాతను ఎలాంటి ప్రతిఫలమూ ఆశించకుండా పూజించాలనీ, మత్తు, దూమపానాలు శాపాలు వంటివని అయన బోధించారన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ ప్రజల కోసం చేసిన ఉద్యమాలలో ధర్మ ప్రచారం, ఆర్థిక సంస్కరణలు, మత మార్పిడులను అరికట్టడం వంటివి చేసారని, సన్మార్గంలో తన జాతిని నడిపించి భారత్ లోని దాదాపు 11 కోట్ల మంది బంజారాలకు ఆరాధ్య దైవంగా నిలిచారన్నారు. సంచార జాతివారైన వీరు రజాకార్లతో పోరాడారని, నవాబులు వారి ధైర్య సాహసాలకు మెచ్చి భూములను ఇనాములుగా ఇచ్చారని చరిత్ర చెబుతుందన్నారు. సమాజం అభివృద్ధి చెందాలంటే కష్టపడి పనిచేయాలని, లక్ష్య సాధనకు నిరంతరం ప్రయత్నించాలని సందేశం ఇచ్చారన్నారు. సహాయ గుణం విరివిగా కలవారని, ధైర్యసాహసాలకు ప్రతీక అని, సేవాలాల్ మహారాజ్ ప్రవచనాలు కేవలం బంజారా సమాజానికే కాకుండా, సమాజంలోని ప్రతి ఒక్కరికి మార్గదర్శకంగా నిలిచాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, శ్రీమతి కైలా, అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## మైత్రి సివిల్ కన్స్ట్రక్షన్ లిజనింగ్ వర్క్స్ ఆఫీసును ప్రారంభించిన అరికెపూడి గాంధీ



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :**ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ లో దాసరి రాహుల్ ప్రదీప్, బుల్లెట్ రవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మైత్రి కన్స్ట్రక్షన్స్ లిజనింగ్ వర్క్స్ కార్యాలయాన్ని శనివారం శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ప్రారంభించారు. వారిరువురిని మైత్రి కన్స్ట్రక్షన్ యాజమాన్యం శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులుగా సమాజ శ్రేయస్సు కై పనిచేస్తూ మరొక అడుగు ముందుకు వేస్తూ కన్స్ట్రక్షన్స్ లిజనింగ్ వర్క్స్ ఆఫీసును ప్రారంభించి, సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో కన్స్ట్రక్షన్స్ లోన్లు ఇప్పించి మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లమ్మబండ ప్రాంతాన్ని ఎంచుకొని ఇలాంటి ఆఫీసు ఓపెన్ చేయడం సంతోషకరమని, ఆఫీస్ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రేయోభిలాషి తెల్ల హరికృష్ణ ఆల్విన్ కాలనీ డివిజన్ కి సంబంధించిన వివిధ రాజకీయ నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, బస్తీ వాసులు, మహిళా నాయకురాలు, మిత్రులు, శ్రేయోభిలాషులు, జర్నలిస్టు మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీశ్రీశ్రీ గురు దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట



ప్రత్యేక పూజలు నిర్వహించిన హర్షవర్ధన్ రెడ్డి, బండి రమేష్

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :**శ్రీశ్రీశ్రీ గురు దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ట కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ డివిజన్, భరత్ నగర్ కాలనీ లోని శ్రీ హరిహర క్షేత్రం ఆలయ ప్రాంగణంలో చైర్మన్ పి. నాగిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శ్రీశ్రీశ్రీ గురు దత్తాత్రేయ స్వామి విగ్రహప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ హాజరైయ్యి విగ్రహాప్రతిష్ట ప్రత్యేక పూజల్లో పాల్గొని భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పుష్పారెడ్డి, సత్యం శ్రీరంగం, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, లక్ష్మయ్య, సాదు ప్రతాప్ రెడ్డి, తూము మనోజ్, శివ చౌదరి, కృష్ణ రాజపుట్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆదర్శప్రాయుడు






**సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ప్రభుత్వం నిర్వహించడం అభినందనీయం**

**సేవాలాల్ మహారాజును స్ఫూర్తిగా తీసుకొని బంజారాలను ముందుకు సాగాలి**

**బంజారాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది**

**కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :**శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ ఆదర్శప్రాయుడని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతిని పురస్కరించుకొని శనివారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని రమ్య గ్రౌండ్స్ లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహానుభావునిగా భావిస్తారని, సేవాలాల్ మహరాజ్ జయంతి పురస్కరించుకుని ఫిబ్రవరి 15న సెలవు దినంగా తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి 2024లో ప్రకటించిందని గుర్తు చేశారు. సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని బంజారా లకు బోధించారని, సంత్ సేవాలాల్ మహరాజ్, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శ మూర్తిగా నిలిచారన్నారు. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు. ఆ తరుణంలో బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారని, ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లిం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యిందన్నారు. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవతరించారు. సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బి సంజీవరావు, మేకల మైకల్, రేష్మ, ఏం సి మెంబర్ పనింద్ర, గిరిజన సంఘ నాయకులు రాష్ట్ర కార్యదర్శి శ్రీరామ్ నాయక్, ధర్మ నాయక్, జిల్లా నాయకులు చిరంజీవి, శివ నాయక్, భాష, శివ, శ్రీను, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, నితిన్ గౌడ్, నజీర్ బాయ్, అక్బర్ బాయ్, గిరి నాయుడు, గిరిజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి



**-పాల్గొన్న వి జగదీశ్వర్ గౌడ్**

**శేరిలింగంపల్లి,ఫిబ్రవరి 15 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గ మియపూర్ డివిజన్ పరిధిలోని నడిగడ్డ తండాలో నిర్వహించిన సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకల్లో పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించిన శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బంజారా సోదరులను కలవడమంటే కాంగ్రెస్ కుటుంబ సభ్యులను కలుసుకు న్నంత ఆనందంగా ఉందని,1976లో ఇందిరమ్మ నాయకత్వంలో బంజారాలను ఎస్టీ జాబితాలో చేర్చారు.రాష్ట్ర స్థాయి ప్రభుత్వ ఉద్యోగాల్లో బంజారాలు కీలక పాత్ర పోషిస్తున్నారని,దామాషా ప్రకారం నిధులు కేటాయించిన ఘనత సోనియాగాంధీ గారిదే అని.దొరల రాజ్యం పోవాలి.. పేదల రాజ్యం రావాలని మీరు నినదించారు.మీ ఆశీర్వాదంతో తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని,అన్ని తండాల్లో పాఠశాలలు నిర్మించే బాధ్యత మా ప్రభుత్వం తీసుకుంటుంది.చదువులను తండాకు తీసుకెళ్లే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని తెలిపారు.నాయకులు వీరేందర్ గౌడ్,మనెపల్లి, సాంబశివరావు, తిరుపతి,యాలమంచి ఉదయ్ కిరణ,రవి కుమార్, ప్రభాకం ,రెహమాన్, గోపాల్ నాయక్,బాలు నాయక్,శివ,రవి,తండా ప్రజలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కైలాస్ హిల్స్ కాలనీ అసోసియేషన్ ఎన్నికల్లో పాల్గొనండి.....

KAILASH HILLS COLONY WELFARE ASSOCIATION
(Regd. No. 6805/98)
Survey Nos. 281, 282, 283, 284, 288 & 295 Acres 32.10 Guntas,
Gajularamaram, Quthbullapur Municipality & Mandal. R.R.Dist.

బహిరంగ ప్రకటన

ఇందుమూలంగా ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా కైలాస్ హిల్స్ కాలనీ మహదేవపురం ఫేజ్–I, గాజులరామారం, కుత్బుల్లాపూర్ మున్సిపాలిటీ, మేడ్చల్ జిల్లా కాలనీ సభ్యులందరికీ మరియు ప్లాట్ ఓనర్స్‌కు తెలియజేయునది ఏమనగా తేది:02-03-2025 ఆదివారం రోజున ఉ. 10.00 గంటలకు కాలనీ పార్క్ నందు జనరల్ బాడీ మీటింగ్ మరియు కొత్త కమిటీ ఎన్నుకోవడం జరుగును. కావున సభ్యులందరూ తప్పక హాజరుకాగలరని మనవి.

ఇట్లు: కైలాస్ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్

ప్రెసిడెంట్
శ్రీ పి. అశోక్ కుమార్
9502680988

జనరల్ సెక్రటరీ
శ్రీ వై. సతీష్
9949432039

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ పరిధిలోని కైలాస్ హిల్స్ (మహాదేవపురం ఫేజ్ వన్) కాలనీలో ఈనెల 26వ తేదీన జరగనున్న అసోసియేషన్ ఎన్నికల్లో పాల్గొనాలని వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్లాట్ ఓనర్స్ అందరూ ఉదయం 10:00 లకు కైలాస్ హిల్స్ లోని పార్కులో సమావేశం ఏర్పాటు చేసుకొని కొత్త కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసేవకే ధర్మ బిక్షం జీవితం అంకితం



**అబ్దుల్లాపూర్ మెట్ ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి)** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బొమ్మ గాని ధర్మ భిక్షం ప్రజాసేవలో తరించారని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిపిఐ పార్టీ పక్షాన పేద ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు కొనసాగించారని,ఆయన జీవితంప్రజాసేవకే అంకితం చేశారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి అన్నారు.సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్టు ప్రధాన చౌరస్తా లో గల ఆయన కామ్రేడ్ బొమ్మ గాని ధర్మభిక్షం విగ్రహనీకి పల్లా వెంకట్ రెడ్డిసిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలతో కలసి పూల మాల వేసిఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బొమ్మ గానీ ధర్మ బిక్షం మూడు పర్యాయాలు శాసన సభ్యులుగా,రెండుసార్లు పార్లమెంట్ సభ్యునిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిపిఐ పార్టీ పక్షాన పేదలకు సేవలందించిన నిజమైన ప్రజా మనిషిగా మన్ననలు పొందారని,స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని సుమారు ఆరు సంవత్సరాలుగా కఠిన కారాగార శిక్ష అనుభవించిన నిజమైన భారత విప్లవకారుడని,భూ పోరాటాలు నిర్వహించి 4500 ఎకరాల సాగు భూమిని పేదలకు పంచిన మహా నాయకుడు కామ్రేడ్ ధర్మ బిక్షం మని, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కార్మిక నాయకుడిగా ఎన్నో సేవలు పంచిన నాయకుడుగా పేద విద్యార్థుల వసతి గృహాలు నడపటం కోసం ఒకచేతి లో బిక్షం అడిగి మరో చేతితో దానం చేసిన సందర్భంగా రాజ్ బహుదూర్ వెంకట్రాంరెడ్డి బిక్షం కాస్త ధర్మ బిక్షం గా పేరు పొందారని ఈ సందర్భంగా గుర్తు చేశారు,ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు సిపిఐ సీనియర్ నాయకులు ఉజిని రత్నాకర్ రావు,రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, కేతరాజు నర్సింహా, మండలపార్టీ నాయకులు దాసరి ప్రసాద్, యాదగిరి, చందన, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు!

## సేవాలాల్ మహారాజ్ భోదనాలు అనుసరణీయం



**-బంజారాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం**

**-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి :** బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి తరానికి అనుసరణీయమని పటాన్ చెరుఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. శనివారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎంపీపీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సంత్ శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని బంజారాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించామని తెలిపారు. సొంత నిధులతో నియోజకవర్గ పరిధిలోని రాళ్ల కత్వ తాండ, ఐలాపూర్ తాండ, వెలిమెల తాండ, కొల్లూరు తాండ లలో సేవాలాల్ మహారాజ్ దేవాలయాలను నిర్మించినట్లు తెలిపారు. భవిష్యత్తులోనూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీనపూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మండల విద్యాధికారులు పి.పి. రాథోడ్, నాగేశ్వర్ నాయక్, బల్దియా డిప్యూటీ కమిషనర్ సురేష్, సీనియర్ నాయకులు ఐలేష్,పాల్గొన్నారు.

## నేడే భవన నిర్మాణ కార్మిక సంఘం 4వ మహాసభ



**అబ్దుల్లాపూర్ మెట్టు ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి )** నేడు ఉదయం 10 గంటలకు జూబ్లీహిల్స్ లోటస్ పాండ్ లోని రావి నారాయణరెడ్డి ఆడిటోరియం హాలులోభవన నిర్మాణ కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా 4వ మహాసభ నిర్వహించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మిక సంఘంనాయకులు సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి పిలుపునిచ్చారు.రావి నారాయణరెడ్డి కాలనీ భూ పోరాట కేంద్రంలో బిఓసి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దాసరి ప్రసాద్అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముత్యాల యాదిరెడ్డి పాల్గొని మాట్లాడారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య బిఓసి రాష్ట్ర గౌరవఅధ్యక్షులు రత్నాకర్ రావు ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గౌడ్ ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు పాల్గొంటారని ఆయన తెలిపారు ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాల నాయకులు ఎలక్ట్రిషన్ ప్లంబర్ స్ భవనిర్మాణ కార్మికులు లోడింగ్ అన్ లోడింగ్ వివిధ రంగాల్లో పనిచే వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మాజీ కౌన్సిలర్ ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులఅజ్మీర్ హర్సింగ్ నాయక్ బిఓసి అబ్దుల్లాపూర్మెట్ మండల కోశాధికారి మంగళపల్లి రవిఅవుల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తులం బంగారం తో కళ్యాణ లక్ష్మీ డబ్బులు ఇవ్వాలి

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట, ఫిబ్రవరి15,( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ నియోజకవర్గంలో నూతనంగా వివాహాలు చేసుకున్న పెళ్లి కూతురు తల్లిదండ్రులకు ఇచ్చే కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తుల బంగారం కాంగ్రెస్ మేనిఫేస్టో ప్రకారం అందించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు.. కేసీఆర్ ప్రవేశ పెట్టిన కళ్యాణ లక్ష్మి పథకం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వివాహాలు జరిగిన ఎవరికి కళ్యాణ లక్ష్మి పథకం చెక్కులు ఇవ్వలేదని ఇప్పటికైనా తులం బంగారం తో కలిపి పంపిణీ చేయాలని అన్నారు.. జమ్మికుంట - 200, ఇల్లందకుంట - 58, వీణవంక -50 కళ్యాణ లక్ష్మి దరఖాస్తులు మొత్తం 308 ప్రభుత్వ నికి పంపిస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో మరణించిన సిఆర్పిలకు నివాళి




**చొప్పదండి ,ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** సమగ్ర శిక్ష లో పని చేస్తున్న మెదక్ జిల్లా చేగుంట మండలానికి చెందిన ఇద్దరు సి అర్ పి లు ఎర్ర శ్రీనివాస్ రమేష్ నాయక్ శుక్రవారం రోజు విది నిర్వహణ లో భాగంగా కాంప్లెక్స్ నుండి చేగుంట ఎం ఆర్ సి కి వస్తున్న తరుణంలో జరిగిన రోడ్డు ప్రమాదం లో అకాల మరణం చెందారు. వారికి నివాళులు అర్పిస్తూ చొప్పదండి మండల వనరుల కేంద్రం నందు సమగ్ర శిక్ష మండలం లో పని చేస్తున్న ఉద్యోగులు శనివారం సంతాపం ప్రకటించారు. టీఎస్ ఎస్ యు ఎస్ రాష్ట్ర కోశాధికారి దుర్గం శ్రీనివాస్, డేటా ఎంట్రీ ఆపరేటర్స్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. శ్రీకాంత్ మాట్లాడుతూ ఇది చాలా విచారకరమైన సంఘటన అని అన్నారు. ఉద్యోగ పరమైన ఎన్నో రకరకాల మానసిక ఒత్తిడిలతో నిరంతరం ప్రయాణిస్తూ ప్రమాదకర వాతావరణంలో ఎలాంటి ఉద్యోగ భద్రత లేని ఉద్యోగాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఎంతో మంది తోటి మిత్రులు ఇలా అకాల మరణం చెందడం దిగ్భ్రాంతికి గురి చేస్తుందన్నారు. గడిచిన రెండేళ్ల లో సమగ్ర శిక్ష ఉద్యోగులు హక్కుల సాధనకోసం పలు మార్లు సమ్మె చేసిన విషయం విదితమే. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెగ్యులర్ చేస్తామనే హామీనీ నెరవేర్చాలన్నారు. కనీసం పే స్కెల్ ఇచ్చి ఉద్యోగ భద్రత కల్పించాలని ఉద్యోగులు చేసిన సమ్మె లో కోరామని, ప్రభుత్వ పెద్దల హామీ మేరకు అట్టి సమ్మె విరమించామని తెలిపారు. హామీలలో ఒకటైన విది నిర్వహణలో చనిపోయిన ఉద్యోగుల కుటుంబాలకు 20లక్షల ఎక్షగ్రేసియా, వారి కుంటుంబం లో అర్హత ఉన్న ఒకరికి ఉద్యోగం మొదలగు వాటికి సంబందించిన జి ఓ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎప్పటికైనా తమను ఆదుకుంటుందని, గంపేడు ఆశలతో విధులు నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.కార్యక్రమంలో ఐ ఈ ఆర్ పి శ్రీనివాస్, పి టి ఐ లు గోపాల్, చంద్రశేఖర్, మెసెంజర్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వృక్షార్చన పోస్టర్ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



### కేసీఆర్ జన్మదినం కు మూడు మొక్కలు నాటాలి

ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**జమ్మికుంట, ఫిబ్రవరి15, ( ప్రజాజ్యోతి ):**తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా ఫిబ్రవరి 17న ప్రతి గ్రామంలో ప్రతి వ్యక్తి మూడు మొక్కలను నాటి కెసిఆర్ కి గిఫ్ట్ అందించాలని హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిస్తూ వృక్షార్చన పోస్టర్ ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ నిర్వహిస్తున్న వృక్షార్చన కార్యక్రమానికి మద్దతు తెలుపుతూ "ప్రతి గ్రామంలో ప్రతి ఒక్కరూ కనీసం మూడు మొక్కలు నాటాలి. మొక్కలు నాటడం మాత్రమే కాదు, వాటిని సంరక్షించడం మన బాధ్యత. ఇది మన భవిష్యత్ తరాలకు అందించే అమూల్యమైన బహుమతి అన్నారు.. కేసీఆర్ గారికి మనం అందించే ఉత్తమ జన్మదిన కానుక కూడా ఇదే అన్నారు..ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు, బిఆర్ఎస్ నాయకులు ములుగురి దిలీప్ ఇతర నాయకులు పాల్గొన్నారు..

## టీబి సోకితే వెంటనే చికిత్స తీసుకోవాలి



**చొప్పదండి, ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి):** టీబి సోకితే ఆలస్యం చేయకుండా వెంటనే చికిత్స తీసుకోవాలని జిల్లా టీబీ నిర్మూలన కోఆర్డినేటర్ అశోక్ అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయం లో జాతీయ టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. టీబీ కి వెంటనే చికిత్స తీసుకోకపోతే ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఉంటుందని తెలిపారు. టిబి లక్షణాలను, సోకిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో వైద్యాధికారులు కీర్తన, సమీనా బేగం, మున్సిపల్ మేనేజర్ డి ప్రశాంత్, సి హెచ్ ఓ వెంకటస్వామి, మెప్మా ఎడిఎంసి మల్లీశ్వరి, ఏఎన్ఎంలు విజయలక్ష్మి, పుష్పలత, మెప్మా ఆర్పీలు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్యవైశ్యుల కు ప్రాతినిధ్యం కల్పించాలని ఎమ్మెల్యే కు వినతి..

**సుల్తానాబాద్ ఫిబ్రవరి 15 (ప్రజా జ్యోతి)** రాబోయే స్థానిక సంస్థలు, మున్సిపల్ ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు ప్రాతినిధ్యం కల్పించాలని పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు నలుమాసు ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎలిగేడు మండలం శివ పల్లి గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే విజయ రమణారావు ను కలసి వినతి పత్రం సమర్పించడం జరిగింది.. అలాగే పెద్దపెల్లి జిల్లాలో ఆర్యవైశ్య భవనం నిర్మాణం కొరకు రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఎమ్మెల్యే కు విన్నవించడం జరిగింది...ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నలుమాసు ప్రభాకర్ ,



గౌరవాధ్యక్షులు కోలేటి రమేష్ , జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి , జిల్లా కోశాధికారి ఎల్లంకి రాజేందర్ , స్టేట్ కౌన్సిల్ సభ్యులు కొమురవెల్లి రాజేందర్, ఎల్లంకి రాజేశం, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కొమురవెల్లి భాస్కర్ , కొమురవెల్లి రామ్మూర్తి , పల్లా సురేష్ , పల్లా అనిల్. తోడుపునూరి రాజేంద్రప్రసాద్ , నాగమల్ల ప్రశాంత్ , పుల్లూరి రమేష్ , సిరిపురం రమేష్ , పల్ల అశోక్ ,పల్ల శరత్ , బాదం ఉమా శంకర్ , వేనిశెట్టి సంతోష్ పలువురు పాల్గొని ఎమ్మెల్యే విజయరమణారావుకు వినతిపత్రం సమర్పించడం తో పాటు ఘనంగా సన్మానించడం జరిగింది...

## సింగరేణి మహిళా ఉద్యోగులకు మార్షల్ ఆర్ట్ పై అవగాహన

**గోదావరిఖని , ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి) :** సింగరేణి యాజమాన్యం మహిళా ఉద్యోగులకు ఆత్మస్థైర్యం,స్వీయ రక్షణ కోసం మార్షల్ ఆర్ట్స్ పై అవగాహన కల్పించింది.ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్ ఆదేశాల మేరకు శనివారం ఆర్జీవన్ జీడికే11 ఇంక్లైన్ లో మహిళా ఉద్యోగులకు కరాటే మార్షల్ ఆర్ట్ లో శిక్షణ తరగతులను నిర్వహించింది.ఎస్ఓటు జిఎం ఎం.గోపాల్ సింగ్ హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడీకే 11 ఇంక్లైన్ లో పనిచేస్తున్న 27 మంది మహిళ ఉద్యోగులు భూగర్భ గనిలో వివిధ హోదాలో పని చేస్తున్నారని,పని చేస్తున్న స్థలాలలో మానసిక ఒత్తిడికి గురి కాకుండా అన్ని రంగాలలో ముందు ఉండడానికి ఆత్మ రక్షణ ఎంతో అవసరమన్నారు.మహిళలు అన్ని రంగాలలో ముందుండే విధంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో వారిలో అవగాన తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.మానసిక శారీరక దారుఢ్యం పెంపొందించేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని



తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రూప్ ఏజెంట్ చిలక శ్రీనివాస్,ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్,మేనేజర్ బి.మల్లేశం,సేఫ్టి అధికారి మెరుపురి మల్లేష్,ఫిట్ సెక్రటరి సుదముల రాజు,సంక్షేమ అధికారి రవీందర్ కుంగ్ ఫు మాస్టర్లు రాజేశం,రాములు పాల్గొన్నారు.

## ఘనంగా సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు

### సేవాలాల్ విగ్రహం పార్లమెంట్ లో పెట్టాలి

### రాష్ట్ర పోస్టల్ సంఘం అధ్యక్షులు యు మహేందర్

**జమ్మికుంట, ఫిబ్రవరి15, ( ప్రజాజ్యోతి ):** బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలు హుజురాబాద్ ప్రధాన తపాలా కార్యాలయంలో ఎస్టీ పోస్టల్ అస్సోసియేషన్ డివిజన్ నాయకులు బానోత్ తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు... ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏ ఐ పి ఈ యు రాష్ట్ర అధ్యక్షుడు ఉకంటి మహేందర్, ఉద్యోగులు సేవాలాల్ చిత్ర పటానికి పూల మాలలు వేసి, మిఠాయిలు పంపిణీ చేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా పోస్టల్ ఉద్యోగ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యు మహేందర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ మహారాజ్ గారి జీవితం అందరికి ఆదర్శనీయమని, హింస పాపమని, అహింసా మార్గమమే ఉత్తమని, మత్తు ధూమపానం శాపం అని హితవు పలికి బంజార జాతికే కాదు యావత్తు భారత జాతికి ఆదర్శ పురుషుడ య్యారన్నారు..సేవాలాల్ మహారాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టలను ముందుగానే ఉహించి అహింసా సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారన్నారు. ఆ తరుణంలో బంజారాలు రాజుల కాలం నుండి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగించే క్రమంలో బ్రిటిష్ పాలకులు బంజార సమాజాన్ని



అనేక ఇబ్బందులకు గురించేసే వారని, ఆ పరిస్థితుల్లోనే బంజార జాతిని సన్మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ అవత రించారాని వారి బోధనల ద్వారానే బంజార జాతి పురోగమి స్తుందని అందుకే వారిని అధ్యాత్మిక గురువుగా భారత దేశంలో ఉన్నా 12కోట్ల బంజార సమాజం కొలుస్తుందని అందుకె వారి ఆశ యాలు సిద్ధాంతాలు బోధనలు కొనసాగించేలాగా భారత ప్రభుత్వం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాన్ని పార్లమెంట్ ప్రతిష్టించా లని కోరారు.. ఈ కార్యక్రమంలో పోస్ట్ మాస్టర్ చిలుకమారి ప్రవీణ్, ఏ ఐ పి ఈ యు గ్రూప్ సి బ్రాంచ్ కార్యదర్శి జక్కు రజినీకాంత్, ఉద్యోగులు సందీప్,మోలుగురి శ్రీనివాస్, అనిల్, గౌరవ్, సంకటి హరీష్, బండి సతీష్, మొలుగు స్వామి, మడుపు రాజేష్, ల్యాందిగే శివాజీ, అపూర్వ మరియు పోస్టల్ వినియోగ దారులు పాల్గొన్నారు.

## సకాలంలో మంచినీటిని అందించాలి

### రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ

**గోదావరిఖని , ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి) :** వేసవి దృష్టిలో పెట్టు కొని రామగుండం కార్పొరేషన్ లోని కుటుంబాలకు సకాలంలో మంచినీటిని అందించాలని రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్,పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)జె.అరుణశ్రీ ఆదేశించారు.శనివారం వివిధ డివిజన్లలో పర్యటించి పలు సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించారు. సంబంధిత అధికారులకు తగిన సలహాలు,సూచనలు అంద చేశారు.15వ డివిజన్ ఎస్ టి కాలనీ లో మురుగు నీరు సాఫీగా వెళ్లేలా భూగర్భ మురుగునీటి కుండీ పునర్నిర్మించాలని ఇంజనీరి ంగ్ అధికారులను ఆదేశించారు.18 వ డివిజన్ హనుమాన్ నగర్ లో కొత్తగా యుజిడి నిర్మించిన నేపథ్యంలో శిథిలమైన రోడ్డును పునరుద్ధరించడానికి చర్యలు తీసుకోవాలని,చేపట్టిన వాడుకలో లేని మార్కెట్ ను ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరగా స్పందించిన కమిషనర్ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అల్లూరు రోడ్డులో పెద్ద కాలువ నిర్మించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని,నీటి సౌకర్యం కల్పించి సులబ్ మరుగుదొడ్లు ఉపయోగంలోకి తీసుకురావాలని సూచించారు.స్మశాన వాటికకు వెళ్లే రహదారి నిర్మించడానికి



ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు.గత కొన్నేళ్లుగా డంపింగ్ యార్డ్ గా ఉపయోగపడుతున్న స్థలాన్ని అప్పగించవల సిందిగా ఎన్ టి పి సి అధికారులకు లేఖ రాయడంతో పాటు ఆ స్థలంలో డి ఆర్ సి సి కేంద్రాన్ని ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం 39 వ డివిజన్ మాతంగి కాలనీ సందర్శించారు.కాలుష్యం కారణంగా బావుల్లో నీరు కలుషితమయిన నేపథ్యంలో మంచి నీరు సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు.కాలనీలో అందుబాటులో ఉన్న పంపిణీ లైన్లను మెయిన్ లైన్ తో త్వరగా అనుసందానం సి సి సి డి డి డి సాధ్యమయినంత త్వరగా రక్షిత మంచి నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు.అదనపు కలెక్టర్ వెంట ఇ ఇ రామన్,సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి,నాగ భూషణం,సూపర్ వైజర్ సారయ్య,శశి ఉన్నారు.

## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు పెనాల్టీ సిస్టం రద్దు చేయాలి



### ఐఎఫ్టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న

**గోదావరిఖని , ఫిబ్రవరి 15(ప్రజాజ్యోతి):** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు పెనాల్టీ సిస్టం రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న డిమాండ్ చేశారు.శనివారం ఐ ఎఫ్ టి యు నాయకులు ఆర్జి వన్ సీనియర్ పర్సనల్ అధికారి ఎం రవీందర్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి ఆర్జీవన్ లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీ సిస్టం రద్దు చేయాలని గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సీఎం పిఎఫ్ చిట్టీలు ఇవ్వాలని,సింగరేణి యాజమాన్యం నల్ల చట్టం అమలు చేస్తుందని ఆరోపించారు. కార్మికుడు ఒక్కరోజు గైరహాజరు అయితే రూ.720 రికవరీ చేయడం సరికాదన్నారు .కొన్ని సంవత్సరాలుగా కాంట్రాక్టు కార్మికుల వేతనాల నుండి రికవరీ చేయబడ్డ యజమాని నుండి జమ చేసిన సీఎం పీఎఫ్ లెక్కలు తెలియక కార్మికులు ఆం దోళన చెందుతున్నారని,వీటి లెక్కలను తేల్చి వెంటనే కార్మికులకు చిట్టీల రూపేనా ఇవ్వాలని డిమాండ్ చేశారు.వినతి పత్రం అందజేసిన వారిలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.అశోక్, రాష్ట్ర నాయకులు ఈ.నరేష్,కాంట్రాక్టు కార్మికులు రాధమ్మ, ఎం.లక్ష్మి పీ.లక్ష్మి,పద్మ, దుర్గమ్మ ,కృష్ణవేణి,రమ పాల్గొన్నారు.

## పచ్చదనాన్ని పెంచండి పర్యావరణాన్ని కాపాడండి.




**చొప్పదండి ,ఫిబ్రవరి 15 ( ప్రజాజ్యోతి):** చొప్పదండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో సిజిఆర్ ఆధ్వర్యంలో యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం అవగాహన సదస్సు నిర్వహించారు. సి జి ఆర్ ( కౌన్సిల్ ఆఫ్ గ్రీన్ రెవల్యూషన్) అడ్మినిస్ట్రేషన్ అధికారి పి. అనుదీప్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పాఠశాల లో చెట్లు నాటుతూ పచ్చదనాన్ని పెంపొందిస్తూ పర్యావరణాన్ని కాపాడాలని విద్యార్థులను కోరారు. సిజిఆర్ సంస్థ తెలంగాణ విద్యాశాఖ తో అనుసంధానమై రాష్ట్రంలో కోటి మొక్కలు నాటాలని లక్ష్యంతో ముందుకు వెళు తుందని ,ఇందులో భాగంగా ఇప్పటికే 34 లక్షల మొక్కలు నాటామని తెలిపారు. జడ్పిహెచ్ఎస్ (బాలురు) చొప్పదండి పాఠశాల ఎర్త్ క్లబ్ చక్కగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని అభినందించారు. పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం యు. జలపతి మాట్లాడుతూ విద్యార్థులంతా విధిగా తమ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటాలని కోరారు. స్కూల్ ఎర్త్ క్లబ్ మెంటర్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ మాట్లాడుతూ విద్యార్థులంతా మొక్కలు నాటుతూ వాటిని నిరంతర పర్యవేక్షణ చేయాలని కోరారు. మరొక సిజేఆర్ ప్రతినిధి బి. రవి పాటల ద్వారా పర్యావరణ పరిరక్షణ ఏ విధంగా చేయాలో వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఎం.డి జలీల్, ఎం సత్యనారాయణ, బి వీరేందర్, డి పుష్పల త, కే శారద ,బి.సుధారాణి, ఎస్. శారద, కోలాపురి చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రసన్న హరికృష్ణకు మద్దతు ప్రకటించిన న్యాంతబాద్ జనార్ధన్



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 15, (ప్రజా జ్యోతి):** కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానానికి న్యాంతబాద్ జనార్ధన్ నామినేషన్ వేయగా అది కొన్ని సాంకేతిక కారణాల వల్ల రిజెక్ట్ కావడంతో ఆయన శనివారం కరీంనగర్‌లోని ఎన్నికల కార్యాలయంలో ప్రసన్న హరికృష్ణను కలిసి తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా విద్యా వ్యాపారులకు ఈ ఎన్నికలు గుణపాఠం కావాలనే లక్ష్యంతో విద్యావేత్త అయిన ప్రసన్న హరికృష్ణకు తన మద్దతు ఇస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు.ఈ ఎన్నికలు వార్ వన్ సైడ్ కావాలని పట్టభద్రులు,మేధావులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత హరికృష్ణకు అండగా నిలిచి ఆయన గెలుపుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. పట్టభద్రుల, నిరుద్యోగుల, ఉద్యోగుల సమస్యల పట్ల ప్రసన్న హరికృష్ణకు పూర్తి అవగాహన ఉందన్నారు. పట్టభద్రులు ఎదురుకుంటున్న సమస్యల పట్ల కలత చెంది 19 సంవత్సరాల ప్రభుత్వ ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి ఈ ఎన్నికల్లో మన ముందుకు వచ్చిన ప్రసన్న హరికృష్ణకు అండగా నిలువాల్సిన సమయమన్నారు. ఆయన గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ప్రణవ్...



**జమ్మికుంట, ఫిబ్రవరి 15, ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం విలాసాగర్ గ్రామానికి చెందిన అయిత రాజ్యలక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ వారి కుటుంబాన్నీ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు..నినాదం దినపత్రిక హుజురాబాద్ ఆర్ సి ఇన్చార్జ రాధాకృష్ణ తల్లి రాజ్యలక్ష్మి ఇటీవల గుండెపోటుతో మృతిచెందగా శనివారం వారి నివాసానికి వెళ్లి రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాజ్యలక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మృతురాలి కుమారులు రాధాకృష్ణ, వేణుగోపాల్, భర్త అయిత సత్యనారాయణ తో పాటు కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు సుంకరి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ పుల్లూరి స్వప్న - సదానందం, హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొల్లూరు కిరణ్, జమ్మికుంట యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు రాచపల్లి సాగర్, కాంగ్రెస్ నాయకులు రాచపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు..

# బంజారాల ఆరాధ్య దైవం సేవలాల్ డాక్టర్ మట్టా.

### ఘనంగా సంతూసేవాలాల్ జయంతి వేడుకలు.

**సత్తుపల్లి ఫిబ్రవరి15 ప్రజా జ్యోతి.:** పట్టణ శివారులోని మెట్ట ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీసంతు సేవాలాల్ మహారాజ్ 285 జయంతి వేడుకలను బంజారాల ఆధ్వర్యంలో ఘనంగా శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ అని, అనంతపూర్ జిల్లా,గుత్తి మండలం రాజ్యానాయక్ తండాలో జన్మించిన ఆయన బంజారాల పట్ల ఎన్నో త్యాగాలు చేసి,అహింస సిద్ధాంతానికి పునాదులు వేసి,ఇతర కులాలకు ఆదర్శమూర్తిగా నిలిచారని అన్నారు. బ్రిటిష్ రాజుల పరిపాలనలో యుద్ధ సామాన్లను వారికి అందిస్తూ సంచార జీవనం గడిపినారని అన్నారు. బంజారాలు అనేక ఇబ్బందులు పడుతుండటంతో



గమనించిన ఆయన విప్లవాలకు నాంది పలికి, బానిసత్వ బ్రతుకునుండి విముక్తి కలుగజేసిన మహానీయుడని కొనియాడారు. ప్రజలకు మూఢ విశ్వాసాలు, జంతుబలి పూర్తి వ్యతిరేకంగా ఉండి బంజారాలకు హక్కులు సాధించడం ఎంతో ఉపయోగపడినాడని తెలిపారు. అందుకే బంజారా లు ఆయన జన్మదిన వేడుకలను ఒక పండుగలా నిర్వహిస్తున్నారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సేవాలాల్ జయంతి వేడుకలను వారం రోజులు పాటు జరుపమన్నందుకు అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గంలోని బంజారాలకు అండగా మేము ఉంటామని,ఏ సమస్య ఉన్న మాకు తెలియజేసిన మేము సమస్యను పరిష్కరించేందుకు ముందుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, బీసీ సంఘం అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు నాగుల్ మీరా,కంటే నాగలక్ష్మి, కమల్ పాషా, మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,గంద్ర విజయసారథి రెడ్డి,కొప్పుల నరేందర్ రెడ్డి,రఫీ,యునిస్ వంగరి రాకేష్,వినుకొండ కృష్ణ,టోపీ శ్రీను, సాలి పవన్ కుమార్,కాంగ్రెస్ నాయకులు, బంజారా నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి జడ్జి శ్రీనివాస్,ఖాసిం

**సత్తుపల్లి ఫిబ్రవరి15 ప్రజా జ్యోతి. :** విద్యార్థులు బాల్యం దశనుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఆరవ జిల్లా అదనపు జడ్జి మారగాని శ్రీనివాస్ రావు అన్నారు. పట్టణానికి చెందిన శ్రీ నారాయణ జూనియర్ కళాశాల ఫేర్వెల్ పార్టీని వేంసూర్ రోడ్ లోని టిటిడి కళ్యాణ మండపం లో శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా 6వ జిల్లా అదనపు జిల్లా జడ్జి మారగాని శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జ్ ఖాసిం లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనాటి విద్యా విధానంలో అనేక మార్పులు రావాలని, మార్కులతో పాటు విద్యార్థులకు మంచి సంస్కారం,చక్కటి నైతిక విలువలతో కూడిన విద్య అవసరమని, విద్యార్థులపై ఈ రోజులలో అనేక వత్తిడులు ఉన్నాయని, ప్రశాంతంగా చదువుకొని ఉన్నతమైన స్థానం లో ఉండాలని కోరారు. కాలేజీ పెట్టిన తక్కువ టైంలోనే స్టేట్



ఫస్ట్,సెకండ్ ర్యాంకులు సాధించడం చాలా అభినందనీయమని, జిల్లా కేంద్రంలోని,రాష్ట్ర కేంద్రంలోనే కాకుండా ఒక టౌన్ స్థాయిలో ఉన్నటువంటి కాలేజీలో ఇలాంటి ర్యాంకులు రావడం గొప్ప విషయమని యజమాన్యం ను అధ్యాపకులను అభినందించారు. పిల్లలు చదువు ఒకటే కాకుండా, చట్టాలపై అవగాహన ఉండి, క్షణిక ఆవేశాలకు దూరంగా ఉండాలని సూచించారు. న్యాయపరమైన సహాయ సహకారాలు మా నుండి అందుతాయని తెలియజేశారు. అనంతరం కళాశాల చైర్మన్ మాట్లాడుతూ అనుకూలమైన వాతావరణంలో అధ్యాపకుల కృషితో ఇంతటి ఘన విజయాన్ని సాధించిన విద్యార్థులకు శుభాశీస్సులు అందించు చూ,ఈ సంవత్సరం కూడా మంచి మార్కులు సాధించాలని కోరారు. అనంతరం కాలేజీ సిబ్బంది అతిథులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో రవిబాబు, కళాశాల డైరెక్టర్ ప్రిన్సిపల్ రాధాకృష్ణ,డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణారెడ్డి, ఇన్చార్జి నవకుమార్, మోహన్ రావు, నాగరాజు,పుల్లారావు, నరేందర్,అధ్యాపకులు సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్గో కేంద్రాలు నడుపుటకు టెండర్ దరఖాస్తుల ఆహ్వానం

**లాజిస్టిక్స్ మేనేజర్ వి రామారావు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** ఖమ్మం జిల్లా ప్రజలకు, నిరుద్యోగ యువతకు మధిర, వైరా, వి.ఎం. బంజర బస్టాండ్లలో టి జి ఎస్ ఆర్ టి సి లాజిస్టిక్స్ (కార్గో) కేంద్రాలను నడుపుటకు టెండర్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాము అని ఉమ్మడి కరీంనగర్,వరంగల్, ఖమ్మం లాజిస్టిక్స్ మేనేజర్ వి. రామారావు ఒక ప్రకటనలో తెలిపారు.లాజిస్టిక్స్ పాయింట్ నడుపుటకు గానుకంప్యూటర్, ప్రింటర్, వేయింగ్ మిషన్ కలిగి ఉండి ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులనుఆన్లైన్లోhttp://tsrtc.telangana.gov.in(tenders) నుండి డౌన్లోడ్ చేసుకొని, పూర్తి చేసిన దరఖాస్తు ఫారంలను ఈనెల 24వ తారీకు (ఫిబ్రవరి) రీజినల్ మేనేజర్ కార్యాలయం ఖమ్మం పాత బస్టాండు నందు ఉదయం పదిగంటల నుండి మధ్యాహ్నం రెండు గంటలలోపు టెండర్ దాఖలు చేయగలరు. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన నెంబర్స్ 9154298582/85.

## పశు వైద్య శిబిరం విజయవంతం



**కల్లూరు,ఫిబ్రవరి 15(ప్రజా జ్యోతి):** కల్లూరు మండలంలోని ఎర్ర బంజర గ్రామంలో పశుసంవర్ధక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన గోపాలమిత్ర ఉచిత పశువైద్య శిబిరాన్ని మండల పశు వైద్యాధికారి డా.కె.మమత ప్రారంభించారు.ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులకు సంబంధించి 38 పశువులకు చికిత్స,42 దూడలకు నట్టల నివారణ మందులు తాగించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా. మమత మాట్లాడుతూ చలిగా ఉండటం వలన గేదెలు తరచూ చిరు మూత్రం పోయడం,అరవటం బెదురుగా చూడటం చేస్తుంటాయి ఈతల గేదెలలో పాల దిగుబడి కొంచెం తగ్గడం జరుగుతుంది, ఎక్కువగా పశువులు ఎదకు వచ్చినప్పుడు అరవడం,బెదురుగా చూడడం,చిరు మూత్రం పోయడం, పలుచని తీగలు వేయడం గుర్తించి సమీప పశువైద్యశాలలో గాని గోపాల మిత్రులచే కుత్రిమగర్భధారణ చేయించాలని తద్వారా మేలుజాతి పశు సంతతిని పొందవచ్చునని రైతులకు సూచించారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో బర్డ్ ఫ్లూ ఎక్కువగా ఉన్నందున చికెన్ ,చాపలు తినేవారు రోజు ఉడికించే దానికంటే ఎక్కువగా ఉడికించి తినాలి అని కల్లూరు మండల ప్రజలకు పశు వైద్యాధికారి డాక్టర్ కే మమతా సూచించారు..ఈ కార్యక్రమంలోని గోపాలమిత్ర సూపర్వైజర్ తుమ్మల వెంకటేశ్వర్లు ,గోపాలమిత్రులు బొడ్డు వెంకటేశ్వర్లు,ఖమ్మంపాటి అప్పారావు,కృష్ణ ప్రసాద్ ,పి వెంకటేశ్వర్లు,రవి కుమార్,శివకృష్ణ, రమేష్ హనుమంతరావు,గ్రామ రైతులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి,ఎంపీ ని కలిసిన సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా.





### నియోజక వర్గ అభివృద్ధికి నిధులు ఇవ్వండి.

**సత్తుపల్లి ఫిబ్రవరి15 ప్రజా జ్యోతి.:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం జిల్లా ఎంపీ రామ సహాయం రఘురామరెడ్డిని సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ శనివారం హైదరాబాద్ సెక్రటరియట్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కావాలని,పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అవసరం ఉన్నాయని వారికి వివరించారు. నియోజకవర్గంలోని కొన్ని సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లగా, సానుకూలంగా స్పందించి త్వరలోనే పరిష్కారం చూపుతామని అన్నారు.

## పాపటపల్లి గ్రామంలోఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు





### బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్

**రఘునాథపాలెం: ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పాపటపల్లి గ్రామంలో శనివారం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు బోడ వీరన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి ఆచార సాంప్రదాయాల ప్రకారం పూజ కార్యక్రమాలు నిర్వహించి సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బోడ వీరన్న మాట్లాడుతూ బంజారాల్లో సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక చైతన్యాన్ని, దేశభక్తిని నింపిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ వీరుడిగా, సంఘసంస్కర్తగా, దార్శనికుడిగా, వైతాళికుడిగా ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బోడ వీరన్న నాయక్, కూరాకుల గోపి,హనుమా,రమేష్ రామకృష్ణ,వెంకట్నారాయణ లక్ష్మణ్ గౌడ్,రవీందర్, నాగేశ్వరావు,అప్పని శంకర్, భాస్కర్, శంకర్, రాంబాబు,బాధవత్ వీరన్న,సుధాకర్, గోపి,ప్రసాద్,అన్వేష్ బిబి,వల్కి,మంగిని, జ్యోతి, సాల్కి,మంగీత్తి, గ్రామ పెద్దలు విజయతదితరులు పాల్గొన్నారు.

# రఘునాథపాలెం మండల కేంద్రంలో సంత్ సేవాలాల్ మహారాజ్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల


### ప్రజల హృదయాల్లో సజీవంగా నిలిచిపోయిన మహనీయుడు సేవాలాల్ మహారాజ్ మంత్రి తుమ్మల

**రఘునాథపాలెం :ప్రజా జ్యోతి:** బంజారాలకు హిందూ ధర్మం బోధించిన సంత్ సేవాలాల్ గొప్ప సంఘ సంస్కర్తగా చరిత్రలో నిలిచారని మంత్రి తుమ్మల తెలిపారు. శనివారం రఘునాథపాలెంలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ జంతు బలులు మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరచి, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలనీ సంత్ సేవాలాల్ దారి చూపారని, నిష్ఠగా ఉండి జగదాంబ దేవి ఆశీస్సులు పొంది గిరిజన దేవుడుగా మారారని చరిత్ర బంజారాలకు హిందూ ధర్మం బోధించిన సంత్ సేవాలాల్ సంఘ సంస్కర్త మార్గదర్శిగా నిలిచారు.జంతు బలులు మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచారు. జగధాంబ దేవి ఆశీస్సులు పొంది గిరిజన దేవుడు అయ్యారు.సంత్ సేవాలాల్ ఆశయాలు సీఎం రేవంత్ రెడ్డి పాలనలో అమలు చేస్తాం రఘునాథపాలెం మండలం గిరిజనులు ఉద్యాన పంటల సాగుకు చిరునామా గా మారాలి అని. వారి ఆచార సాంప్రదాయాల ప్రకారం




పూజ కార్యక్రమాలు నిర్వహించి సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు.

## దివ్యాంగుడికి చేయూతగా మధు బాబు టీం.



**సత్తుపల్లి ఫిబ్రవరి15 ప్రజా జ్యోతి. :** మండల పరిధిలోని గంగారం గ్రామంలో ఓ యాచకుడు, దివ్యాంగుడు యాజక వృత్తి చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నాడు. ఇతనికి గతంలో లారీ యాక్సిడెంట్ అయ్యి కాలు పూర్తిగా తొలగించారు. దిక్కు,మొక్కు లేక యాచకవృత్తితో ఉండగా, నడిచేందుకు కూడా ఇబ్బంది పడుతూ ఉండటంతో, గమనించిన గ్రామస్తులు స్టాండ్ ను వితరణ చేశారు. స్టాండ్ తోనే జీవనం సాగిస్తుండగా,అది పాడయి విరిగి పోవడంతో నడవలేని స్థితిలో ఉండగా దాసరి మధుమోహన్ రెడ్డి వారి సభ్యులు గమనించి అతనికి తెలియజేశారు. వెంటనే స్పందించిన దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధు బాబు అతనికి నడిచేందుకు వీలుగా నూతన స్టాండ్ ను పంపించి అందజేశారు. ఈ విధంగా దివ్యాంగుడికి చేయూతగా ఉండటం చూసిన పలువురు అతనిని అభినందించారు.

## పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపండి హెచ్.ఎం సమద్.



### 10వ తరగతిపిల్లల, తల్లిదండ్రులతో సమావేశం.

**సత్తుపల్లి ఫిబ్రవరి15 ప్రజా జ్యోతి.:** మండల పరిధిలోని కిష్టారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు అత్యధిక మార్కులతో పాస్ అవ్వాలని ఉద్దేశంతోనే 10వ తరగతి చదివే 47 మందివిద్యార్థులకు,వారి తల్లిదండ్రులను పాఠశాలకు పిలిపించి పిల్లలతో సమావేశాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు సయ్యద్ సమద్ మాట్లాడుతూ ఇటీవల విద్యార్థులకు స్పెషల్ టెస్ట్ నిర్వహించామని,దానిలో గ్రేడ్ వైస్ గా విభజించామని, రానున్న రోజుల్లో 10వ తరగతి పరీక్షల నిమిత్తం తల్లిదండ్రులు శ్రద్ధ వహించి, పిల్లలను తెల్లవారుజామున 5గంటలకి లేపటం,రాత్రి 10:30 వరకు చదివించే బాధ్యత తీసుకోవాలని, వారి చదివేటప్పుడు కూడా ఏమి చదువుతున్నారు పక్కన కూర్చొని గమనించాలని తెలియజేశారు. వారికి ఆరోగ్యాన్ని కాపాడాలని, పౌష్టికాహారం అందించాలని తల్లిదండ్రులతో మాట్లాడినారు. పాఠశాలలో నిర్వహించే ఎగస్ట్రా క్లాసులకు మిస్ అవకుండా చూడాలని, ఆదివారం పెట్టే స్పెషల్ క్లాసులకు, డైలీ తీసుకునే ప్రత్యేక శ్రద్ధ,మిస్ కాకుండా చూడాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. పబ్లిక్ పరీక్షల వరకు తల్లిదండ్రులు బాధ్యతలు తీసుకుంటే పిల్లలు చక్కగా చదివి మంచి మార్కులతో పాస్ అవుతారని ఆయన తెలిపారు. ఈ విధంగా పిల్లలు తల్లిదండ్రులతో కలిపి సమావేశం ఏర్పాటు చేసి వారి సమస్యలు తల్లిదండ్రులకు తెలిసే విధంగా ఏర్పాటు చేయటం అభినందనీయమని తల్లిదండ్రులు ప్రశంసలు అందజేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ మట్టా.



**సత్తుపల్లి ఫిబ్రవరి15 ప్రజా జ్యోతి. :** పట్టణంలోని ప్రభుత్వ ఉపాధ్యాయుడు బజ్జురి వెంకటేశ్వరరావు సుజాతల దంపతుల కనిష్ట కుమార్తె అపూర్వ,వివేకానంద (లండన్) ల వివాహ వేడుక సిద్ధారం రోడ్ లోని ఎమ్ ఆర్ గార్డెన్ లో శనివారం జరిగింది. ఈ వివాహ వేడుకకు కాంగ్రెస్ సీనియర్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అభినందనలు తెలిపారు. వధూవరులను ఆశీర్వదించిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, చల్లగుండ్ల నరసింహారావు, గాదె చెన్నారావు, మట్టా చెన్నారావు,మందపాటి ముత్తారెడ్డి,కమల్ పాషా, మానుకోట ప్రసాద్,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## సింగరేణి పొల్యూషన్ తో ఇద్దరు మహిళలకు అస్వస్థత.

### ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మహిళలు.

### పరామర్శించిన సింగరేణి పిఓ యం.వి నరసింహారావు



**సత్తుపల్లి ఫిబ్రవరి15 ప్రజా జ్యోతి. :** మండలం పరిధిలోనికిష్టారం గ్రామంలో గల అంబేద్కర్ నగర్,బీసీ కాలనీకి చెందిన ప్రజలు సైలో బంకర్ నుంచి వెలుబడుతున్న పొల్యూషన్ తో అంబేద్కర్ నగర్, బీసీ కాలనీలు పొల్యూషన్ కు గురి అవుతున్నాయని,సైలో బంకర్ ను తొలగించాలని గత 5 రోజులుగా రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తుండగా శనివారం అంబేద్కర్ నగర్ కు చెందిన మారోజు శ్రీదేవి ఉదయం అస్వస్థత గురికాగా, సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. మరి కాసేపట్లో మరో మహిళ పానెం పుల్లమ్మ, అస్వస్థతకు గురికాగా సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.ప్రస్తుతం ఇద్దరు ఆరోగ్య నిలకడగా ఉందని కాళ్ళు చేతులు వాపు తో యూరిన్ ఇన్ఫెక్షన్తో బాధపడుతుందని వైద్యులు తెలిపారు. ఈ విధంగా స్వస్థతకు గురైన మహిళలను సింగరేణి పిఓ నరసింహారావుఅంబేద్కర్ నగర్ కు ఇద్దరు మహిళలు సింగరేణి పొల్యూషన్ బారిన పడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని విషయం తెలుసుకున్న సింగరేణి పిఓ శనివారం మధ్యాహ్నం వారిని పరామర్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను వారి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకుని మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులను కోరారు, దీంతో సంతృప్తి చెందని కిష్టారం అంబేద్కర్ నగర్ బీసీ కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున ఆసుపత్రి వద్దకు చేరుకొని ఆందోళనకు దిగారు.ఈ పరామర్శ లో ఐ ఎన్ టి సి యు నాయకులు అప్పారావు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉడతనేని అప్పారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరుకుళ్ళ రవి, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ పెద్దలు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఇజ్రాయెల్‌లో తెలుగువారి ఇక్కట్లు



-మొదటిపేజీ తరువాయి

అవకాశమే లేకుండా పోయింది.

**పాలస్తీనాకు బ్రేక్ వేయడంతో...**

ఇజ్రాయెల్‌లో పాలస్తీనాకు చెందినవారు అధిక సంఖ్యలో ఉపాధి పొందేవారు. అయితే ఈ రెండు దేశాల మధ్య పోరు కొనసాగుతుండటంతో ఇజ్రాయెల్.. పాలస్తీనా వలస కార్మికుల రాకపోకలకు బ్రేక్ వేసింది. ఫలితంగా ఇజ్రాయెల్‌లో కార్మికుల కొరత తీవ్రమైంది. ఇజ్రాయెల్ పౌరులు ఎక్కువగా ఉన్నత ఉద్యోగాలు, వ్యాపారాలు నిర్వహిస్తుంటారు. దీంతో ఆ దేశంలో కార్మికులుగా పనిచేసేందుకు పరాయి దేశస్తుల అవసరం ఎంతో ఉంది. ఈ నేపథ్యంలో వలస కార్మికులకు దండిగా వీసాలను జారీ చేసేందుకు ఇజ్రాయెల్ ప్రభుత్వం ముందుకొచ్చింది. ఇజ్రాయెల్‌లో వ్యవసాయ, భవన నిర్మాణ రంగంలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆ దేశం జారీ చేస్తున్న వీసాల ప్రక్రియలో దళారుల జోక్యాన్ని నివారిస్తూ టామ్ కామ్ (తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్) చర్యలు తీసుకుంది. టామ్‌కామ్ ఇజ్రాయెల్ వీసాలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహించి తెలంగాణ ప్రాంతానికి చెందిన నిరుద్యోగులకు వీసాలు కేటాయించి ఇజ్రాయెల్‌కు పంపించారు.

**నిర్మాణ రంగంలో అనుభవం లేని కార్మికులు**

హైదరాబాద్‌లోనే టామ్‌కామ్, న్యాక్ (నేషనల్ అకాడమీ అఫ్ కన్‌స్ట్రక్షన్) సంస్థల ఆధ్వర్యంలో వలస కార్మికుల రిక్రూట్ చేపట్టారు. అయితే ఈ కార్మికులకు నిర్మాణ రంగంలో పనిచేసిన అనుభవం పెద్దగా లేని కారణంగా ఇజ్రా యెల్‌లో కాంట్రాక్టర్లు వారిని నిరాకరిస్తున్నట్టు ప్రాథమికంగా తెలుస్తోంది. ఇతర దేశాల నుంచి ఇజ్రాయెల్‌కు వచ్చిన కార్మికులు సివిల్, కరెంట్, టైల్స్, ప్లంబింగ్ లాంటి మల్టిపుల్ పనులు చేయడంలో నిష్ణాతులుగా ఉండటంతో అక్కడి కాంట్రాక్టర్లు వారికే ప్రాధాన్యం ఇస్తూ భారతీయ కార్మికులకు పనిఇవ్వడం లేదని తెలుస్తోంది. పరిస్థితి ఇలాగే ఉంటే కుటుంబపోషణ కోసం అప్పులు చేసి దేశం కాని దేశంలో తాము ఇక్కట్లు పడటమే కాకుండా తమ కుటుంబ సభ్యులను రోడ్డు మీదకు తెచ్చినట్టు అవుతుందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ అధికారులు ఇజ్రాయెల్‌లోని రాయబార సంస్థ అధికారులతో మాట్లాడి తమకు పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలంటూ బాధితులు వేడుకుంటున్నారు.






JOIN INDIAN NAVY

Online applications are invited from **unmarried men & women candidates,** to join as **Short Service Commission Officer**

(Course commencing **January 2026** onwards at Indian Naval Academy, Ezhimala, Kerala)

| Branch/Cadre | Vacancies* | Gender |
|---|---|---|
| Executive Branch {GS (X)/Hydro Cadre} | 60 (including 08 Hydro) | Men and Women (maximum of 10 vacancies in GS (X) and 02 vacancy in Hydro for women) |
| Pilot | 26 | Men and Women (maximum of 05 vacancies for women) |
| Naval Air Operations Officer (Observers) | 22 | Men and Women (maximum of 05 vacancies for women) |
| Air Traffic Controller(ATC) | 18 | Men and Women |
| Logistics | 28 | Men and Women (maximum of 06 vacancies for women) |
| Education | 15 | Men and Women |
| Engineering Branch (General Service) | 38 | Men and Women (maximum of 08 vacancies for women) |
| Electrical Branch (General Service) | 45 | Men and Women (maximum of 09 vacancies for women) |
| Naval Constructor | 18 | Men and Women |
| Total | 270 | |

* These vacancies are tentative and may be changed depending on availability of training slots.

CBC 10701/13/0036/2425

LAST DATE OF ONLINE APPLICATION 25 FEB 25

For eligibility criteria and specific details for the batch, visit www.joinindiannavy.gov.in and

EMPLOYMENT NEWS DATED 08 FEBRUARY 2025

Scan this QR Code to apply online

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967